# విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శనివారం 10 ఆగస్టు 2024 8 పేజీలు

వయనాడ్ ఘటనను

## జాతీయ విపత్తుగా ప్రకటించాలి

- నేడు, రేపు వరద ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తా
- సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ

వార్త మెయిన్‌లో

వయనాడ్ ఘటనను జాతీయ విపత్తుగా ప్రకటించాలని భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ డిమాండు చేశారు. కేరళ రాష్ట్రంలోని వరద ముంపు ప్రాంతాల్లో శని, ఆదివారం తాను పర్యటించనున్నట్లు ఆయన తెలిపారు. తిరుపతి నగరం బైరాగపట్టెడలో గల గంధమనేని శివయ్య భవన్ లో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రకృతి విలయ తాండవంతో కేరళ రాష్ట్రం వయనాడ్ లో సుమారు నాలుగు వందల మంది ప్రాణాలు కోల్పోవడం, వేలాది మంది నిరాశ్రయులు కావడం బాధాకరమన్నారు.

పెద్దిరెడ్డి భూ దందాలపై...

## న్యాయ విచారణ జరపాలి

-సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ

వార్త మెయిన్‌లో

కార్పొరేట్ల సంపదలో...

## 10 శాతం వాటాను పేదలకు పంచాలి

- క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో పేదసాదలంతా ఐక్యమై కార్పొరేట్ దోపిడీకి వ్యతిరేకంగా నడుం బిగించాలి
- ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేష్

**విశాలాంధ్ర-తిరుపతి:** దేశాన్ని దోచుకు తింటున్న కార్పొరేట్ల సంపదలో 10శాతం వాటాను పేదలకు కష్టజీవులకు పంచాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేష్ డిమాండ్ చేశారు. 2

వార్త 2లో

టీటీడీ ఉద్యోగులపై

## వేధింపులు దారుణం

- ఉద్యోగులను భయపెట్టేందుకు షోకాజు నోటీసులు
- ప్రభుత్వ పెద్దల మెప్పుకోసం తనిఖీలు చేస్తున్నారు
- విజిలెన్స్ అధికారుల తీరుపై ధ్వజమెత్తిన ఎంపీ గురుమూర్తి



.... విద్యతో ....

## ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు

- ప్రపంచ ఆదివాసీల దినోత్సవంలో కలెక్టర్
- విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని అధికారులకు ఆదేశాలు

వార్త 2లో

జాతీయ సంగీత, సాహిత్య

## నృత్యోత్సవాలు ప్రారంభం

**విశాలాంధ్ర - తిరుపతి సిటీ:** తిరుపతి మహతి కళాక్షేత్రంలో మూడు రోజులపాటు జరగనున్న రాయలసీమ రంగస్థలి శ్రీకృష్ణదేవరాయ జాతీయ సంగీత సాహిత్య నృత్యోత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేయగా శ్రీ లలితాంబికా నృత్యాలయం నుంచి హరిని హర్షిని బృందం నిత్య ప్రదర్శన తో ఈ జాతీయ స్థాయి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గుండాల గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ గత 34 సంవత్సరాలుగా రాయలసీమ రంగస్థలి శ్రీ కృష్ణదేవరాయ జాతీయస్థాయి సంగీత సాహిత్య నృత్యోత్సవాలు జరుగుతున్నాయని వివరించారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుంచి వందల మంది కళాకారులు ఇందులో పాల్గొంటున్నారని వారికి బస తో పాటు భోజన సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు. ఆదివారం సాయంత్రం ముగింపు కార్యక్రమం తో ఈ ఉత్సవాలు ముగుస్తాయని పాల్గొన్న 2

## వేధింపులు దారుణం

**విశాలాంధ్ర - తిరుపతి సిటీ:** టీటీడీలో పని చేస్తున్న దాదాపు 50 మందికి పైగా ఇంజినీరింగ్, ఇతర శాఖల ఉద్యోగులకు స్టేట్ విజిలెన్స్ విభాగం షోకాజ్ నోటీసులు ఇవ్వడం దుర్మార్గమని తిరుపతి పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మద్దిల గురుమూర్తి అన్నారు. ఇది ఉద్యోగస్తుల్ని బెదిరించడమే అని ఆయన పేర్కొన్నారు. తక్షణం ఉద్యోగులపై వేధింపులు మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యోగులెవరూ ఆందోళన చెందొద్దని, మీ పార్లమెంట్ సభ్యుడిగా ఎల్లవేళలా అండగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు. టీటీడీ ఉన్నతాధికారులు, కూటమి ప్రభుత్వం ఉద్యోగుల వేధింపు విధానాల్ని మానుకోకపోతే పార్లమెంట్ దృష్టికి తీసుకెళ్లడానికి కూడా వెనుకాడనని ఆయన హెచ్చరించారు.

**ఎవరిపై కోపంతో ఎవరిని వేధిస్తున్నారు?:** రాజకీయంగా ప్రత్యర్థులమైన తమపై కోపంతో, ఉద్యోగుల్ని వేధించడం హేయం అని ఆయన అన్నారు. నెల రోజులుగా విజిలెన్స్ విభాగం టీటీడీలో అణువణువునా శోధించారన్నారు. అయినప్పటికీ కొండను తవ్వి ఎలుకను కూడా పట్టుకోలేకపోయారని ఆయన అన్నారు. ప్రభుత్వ పెద్దల మెప్పు కోసం విజిలెన్స్ అధికారులు టీటీడీ ఉద్యోగుల్ని అవమానించేలా, కించపరిచేలా నోటీసులు ఇచ్చారన్నారు. శ్రీవారి దర్శనానికి వచ్చే కోట్లాది మంది భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, ప్రపంచంలోనే అత్యున్నత ప్రమాణాలతో నడుస్తున్న సంస్థ టీటీడీ అని అన్నారు. ఇందుకు కారణం ఉద్యోగుల నిబద్ధతే అని ఆయన ప్రశంసించారు.

వారి సేవల్ని దృష్టిలో పెట్టకుని మా నాయకుడు భూమన కరుణాకరరెడ్డి టీటీడీ చైర్మన్‌గా దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న ఉద్యోగుల ఇళ్ల స్థలాల కల నెరవేర్చిన ఘనత తమ ప్రభుత్వానికి చెందుతుందన్నారు. అలాగే చిరు ఉద్యోగులకు జీతాలు పెంచి, వారికి న్యాయం చేశారని ఆయన తెలిపారు. అయినప్పటికీ టీటీడీ ఉద్యోగుల్లో మెజార్టీ ఓటర్లు కూటమికి ఏదో ఆశించి అండగా నిలిచిన పుణ్యానికి బహుమానంగా వేధింపులు ఇస్తారా? అని ఆయన నిలదీశారు.

**టీటీడీ ఉద్యోగులకు అండగా ఉంటా..:** కొత్త ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో అనూహ్యంగా వేధింపులను ఎదుర్కొంటున్న టీటీడీ ఉద్యోగులకు అండగా వుంటానని, ఎవరూ భయపడొద్దని ఆయన భరోసా ఇచ్చారు. ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఇప్పటికైనా టీటీడీ, ప్రభుత్వ తీరు మారకపోతే పార్లమెంట్‌లో గళమెత్తుతానని ఆయన హెచ్చరించారు.

## నృత్యోత్సవాలు ప్రారంభం

**(మొదటి పేజీ తరువాయి)** వారందరికీ ప్రోత్సహక నగదు బహుమతితో పాటు శ్రీకృష్ణదేవరాయల మెమొంటోలను మెడల్స్ ను అందించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమాలకు నగర ప్రజలు విచ్చేసి తిలకించి కళాకారులను ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ రంగస్థలం కళాకారులు కె ఎన్ రాజా,సుబ్రహ్మణ్యం రెడ్డి,సురేష్ స్వామి,చంగారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, కొత్తపల్లి మునిరత్నం తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: ప్రపంచ ఆదివాసీల దినోత్సవ సందర్భంగా ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలను సందర్శించి, విద్యార్థులకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. శుక్రవారం ప్రపంచ ఆదివాసీల దినోత్సవం సందర్భంగా బుచ్చినాయుడు కండ్రిగలోని ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పాఠశాలలోని ఉపాధ్యాయులు విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలతో పాటు విద్యా బుద్ధులు నేర్పించి వారు ఉన్నత స్థాయిలకు ఎదిగేలా కృషిచేయాలని తెలిపారు. తరగతి గదుల్లోకి వెళ్లి అక్కడున్న విద్యార్థులతో మమేకమై పాఠ్యాంశాలను ఆలకించి వారిలో స్ఫూర్తిని కలిగించే విధంగా పలు సూచనలు చేశారు. అలాగే అక్కడ వసతి సౌకర్యాలను గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని భోజన శాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రేమానురాగాలు కలిగి , విద్యార్థులను తమ సొంత పిల్లల్లాగ చూసుకోవాలన్నారు. విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదన్నారు. పిల్లలకు పరిశుభ్రమైన ఆహారం అందించి వారి ఆరోగ్యాన్ని కాపాడాలని ప్రిన్సిపాల్, వార్డెన్ ను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుబ్రమణ్యం, డిప్యూటీ తహసీల్దార్ చంద్రబాబు, గురుకుల పాఠశాల బుచ్చినాయుడు కండ్రిగ ప్రిన్సిపల్ దేవేంద్ర సింగ్, వార్డెన్ సచిన్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## ఘనంగా ఎల్లసిరి జన్మదిన వేడుకలు



విశాలాంధ్ర - గూడూరు : గూడూరు రెండో పట్టణ పరిధిలోని గాంధీనగర్ లో ఏర్పాటై ఉన్న గురుకుల పాఠశాలలో సీనియర్ రోటేరియన్ వైకాపా సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు రోటరీ క్లబ్ గూడూరు వెస్ట్ అద్వర్యంలో ఘనంగా జరిగాయి. పిల్లల మధ్య గోపాల్ రెడ్డి కేక్ కట్ చేశారు.క్లబ్ ప్రతినిధులు ఉపాద్యాయులు తదితరులు ఆయన జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అక్కడ మొక్కలు నాటారు. క్రీడా కోర్టులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎల్లసిరి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ గిరిజన పిల్లల్లో ఇమ్యూనిటీ బాగా ఉంటుందని రాణించేందుకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు.ప్రతి ఒక్కరూ చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. పిల్లల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం వారందరూ ఆశీర్వదించడం సంతోషంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో కూడా సామాన్యుడిగా జీవించాలన్నదే తన కోరిక అని పేర్కోన్నారు. .ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యకుడు నాశిన నాగులు, కార్యదర్శి గిరిబాబు, క్లబ్ ప్రతినిదులు ధనుంజయ రెడ్డి, రవీంద్రా రెడ్డి, సనత్ రెడ్డి,పేగు బాబు, కోట క్రిష్ణ, శివశంకర్, తాళ్యూరు శ్రీనివాసులు,క్రిష్ణం రాజు, బలరామిరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు కరిముల్లా, ఎం.ఈ.వో కాంచన తదితరులు పాల్గొన్నారు.

## 10శాతం వాటాను పేదలకు కష్టజీవులకు పంచాలి

**(మొదటి పేజీ తరువాయి)** ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో పేదలంతా ఐక్యమై కార్పోరేట్ దోపిడీకి వ్యతిరేకంగా నడుం బిగించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా భాగంగా తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆందోళన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమం కు ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ జర్మనీ దేశంలో హిట్లర్ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఏకమై హిట్లర్ తనంతట తాను మరణిం చేలా కార్మికులు పోరాటాలు చేశారన్నారు. ఈ దేశంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో ఉన్న ఆస్తులు వనరులను కార్పోరేట్ శక్తులకు అప్పనంగా అప్పగించడం వాళ్ళ ఆదాయాన్ని పెంచడం తప్ప మరో కార్యక్రమాన్ని మోడీ చేపట్టకపోవడం బాధాకరం అన్నారు కార్పోరేట్ శక్తుల సంపద పెరుగుతున్నదే తప్ప పేదలు కష్టజీవులు రోజురోజుకి దిగజారి పోతున్నదని అయితే మోడీ ప్రభుత్వం అన్ని రకాల పనులు పేదల పైన వేసి పేదలని మరింత దరిద్రులుగా మారుస్తున్నారని ఆయన తీవ్రంగా మండిపడ్డారు కార్పొరేట్ సంస్థల్లో సంపద పెరుగుతున్న సంపదపై 30% ఉన్న పన్నును 20 శాతానికి తగ్గించి కార్పొరేట్ ఆస్తులను 1.45 లక్షల కోట్ల పెరుగుదలకు బిజెపి ప్రభుత్వం సహకరిస్తుందని ఆయన మండిపడ్డారు. పేదలు నిత్యం కొంటున్న పాలు నీళ్లు ఇతర నిత్యవసర సరుకుల ధరలపై 18 శాతం పన్ను పెంచడం వల్ల ఆర్థిక వ్యవస్థ పూర్తిగా చిన్న భిన్నం అవుతుందని అన్నారు. అందువలన దేశంలో ఆర్థిక వ్యవస్థలో అంతరాలు పెరుగుతున్నాయని ఈ అంతరాలను తగ్గించాల్సినటువంటి బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈరోజు క్విట్ ఇండియా ఉద్యమ దినోత్సవం సందర్భంగా పేదలంతా ఐక్యమై క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్పొరేట్ దోపిడీకి వ్యతిరేకంగా నడుం బిగించాలని ఆయన కోరారు రైతులు కార్మికులు వ్యవసాయ కార్మికులు తీవ్రమైన సంక్షోభంలోకి నెట్టబడుతున్నారని వ్యవసాయ రంగానికి అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందుతుందని విమర్శించారు రైతులకు కనీస మద్దతు ధర ప్రకటించకపోవడం సరైన విత్తనాలు ఎరువులు అందించకపోవడం సమంజసం కాదన్నారు. కార్మిక చట్టాలలో కాలు రాయడం కార్మికుల హక్కులపై భంగం కలిగించడం ఇది రాజ్యాంగ విరుద్ధమని ఆయన అన్నారు కార్మిక హక్కులు కాపాడుకోవడానికి కార్మికుల ఒకమంతా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కే రాధాకృష్ణ మాట్లాడుతూ రైతాంగం కార్మికులు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని వీళ్ళ సమస్యల పరిష్కారం చేయకుండా కేవలం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మోడీ ప్రభుత్వం సాగిలపడి అప్పనంగా దేశ సంపదను వాళ్లకు కట్టబెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. కార్పొరేట్ శక్తుల దేశం నుండి తరిమికొట్టాలని అప్పుడే దేశానికి మంచి జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ఆందోళన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, తిరుపతి నగర కార్యదర్శి జే.విశ్వనాథ్, ఏఐటీయూసీ నాయకులు ఎన్.శ్రీరాములు , ఎన్ .శివ , మహేంద్ర, శ్రీనివాసులు, గోవింద్ స్వామి వై.యస్.మణి నరసింహులు ఎల్.కె.నాయుడు, కృష్ణ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి బి.నదియా నగర కార్యదర్శి ఎన్ మంజుల తదితరులు పాల్గొన్నారు.

## కొండవీటి జ్యోతిర్మయికి టీటీడీ బోర్డులో సభ్యత్వం కల్పించాలి

విశాలాంధ్ర- తిరుపతి సిటీ: తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ప్రియ భక్తుడు తాళ్లపాక అన్నమాచార్యులు కీర్తనలను ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేస్తున్న కొండవీటి జ్యోతిర్మయికి టిటిడి బోర్డు సభ్యురాలిగా అవకాశం ఇవ్వాలని తాళ్లపాక గ్రామానికి చెందిన శివ లక్ష్మి, వనజమ్మ, లక్ష్మీనరసమ్మ కోరారు. అన్నమాచార్యుల వారసు రాలిగా గ్రామ గ్రామాలకు తిరిగి సంకీర్తనలతో శ్రీవారి కీర్తిని పెంచే దిశగా జ్యోతిర్మయి పనిచేస్తున్నారని వారు అన్నారు. తిరుపతి, చిత్తూరు, అనంతపురం జిల్లాలలో తిరిగి గోవిందుని నామాలతో శ్రీవారి గొప్పతనాన్ని ప్రచారం చేస్తున్నదని తెలియజేశారు. శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తురాలైన తరిగొండ వెంగమాంబ పేరుతో అన్నదాన సత్రాలను నిర్వహించడం ఆనందదాయకమన్నారు. కానీ తిరుమలలో వెంగమాంబ సమాధికి పైకప్పు ను ఏర్పాటు చేయకపోవడం బాధాకరమన్నారు.

## గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**: తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు**

**విశాలాంధ్ర - తిరుపతి :** గిరిజనుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు.శుక్రవారం తిరుపతి బైరాగిపట్టెడ లోని గిరిజన భవనము నందు ఘనంగా ప్రజాప్రతినిధులు, అధికారులు సమక్షంలో పండుగ వాతావరణంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం జిల్లా గిరిజన సంక్షేమ మరియు సాధికారత శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా తిరుపతి ఎం.ఎల్.ఏ, శ్రీమతి ఎన్.మౌర్య తిరుపతి మునిసిపల్ కమీషనర్, పెంచల కిషోర్ జిల్లా రెవిన్యూ అధికారి లతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గొడుగుచింత గోవిందయ్య గారు విశ్రాంత ఉపాధ్యాయులు వ్యాఖ్యాతగా వ్యవహరించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన తిరుపతి శాసన సభ్యులు మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని , ఆదివాసీలు కొండప్రాంతాలలో నివసించడం వల్ల వారు విద్యకు దూరమై అభివృద్ధిలో వెనుకబడి ఉన్నారని, వారి అభివృద్ధికి అధికారులు తమ వంతు కృషి చేయాలని అన్నారు. ఆదివాసీల కట్టుబాట్లు, బాష, వస్త్ర ధారణ గొప్పగా ఉంటాయని తెలిపారు. గిరిజన గురుకుల పాఠశాలలు మరియు కళాశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనగా, కొంతమంది బంజారా నృత్యాలు చేసారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రజా ప్రతినిధులకు, ఇంటర్మీడియట్ విద్యార్థులను గ్రూప్ కి ఒక్క విద్యార్థి నలుగురు మెరిట్ విద్యార్థులకు, పదవ తరగతి లో ముగ్గురు మెరిట్ విద్యార్థులకు ముఖ్య అతిథి చేతుల మీదుగా మొమెంటోస్ ఇచ్చి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాను ప్రకాష్ రెడ్డి, టీటీడీ మాజీ బోర్డు మెంబర్ పలువురు ప్రజా ప్రతినిధులు, శ్రీమతి వై. బేబీ రాణి సహాయ గిరిజన సంక్షేమాధికారి , గూడూరు, గిరిజన సంక్షేమ పాఠశాలల ప్రిన్సిపల్స్, వసతి గృహ సంక్షేమాధికారులు పాల్గొన్నారు.

## ఏర్పేడు జడ్పీ హైస్కూల్లో ఆదివాసి దినోత్సవం

**విశాలాంధ్ర- ఏర్పేడు :** మండల కేంద్రమైన ఏర్పేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో , వేమన విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు దామోదర్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ ఆదివాసి దినోత్సవం లో భాగంగా, విద్యార్థు లందరికీ పాటల పోటీలు మరియు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మండలంలోని పది పాఠశాలలో పాల్గొ న్నాయి అందులో పాపానాయుడుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన జూనియర్స్ విభాగంలో ఏడో తరగతికి చెందిన విద్యార్థి రవికుమార్, సీనియర్స్ విభాగంలో పదవ తరగతి చదువుతున్న ప్రతిమ ఇద్దరు మొదటి స్థానం కైవసం చేసుకున్నారు. అలాగే క్విజ్ పోటీల్లో సుప్రజ, వైశాలి, భవ్య, విగ్నేష్ విద్యార్థులు తృతీయ స్థానం లో నిలిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవితాలతో చెలగాటమా?

### సిబ్బంది పై కలెక్టర్ మండిపాటు

**విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ :** ఆదివాసీ విద్యార్థులతో సిబ్బంది చెలగాటమా.. అంటూ తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాల సిబ్బందిపై ఆగ్రహం చెందారు. మండలంలోని కనమనంబేడు గ్రామం వద్ద ఉన్న ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాల ను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు అందరూ భాగంగా ఆదివాసి దినోత్సవాన్ని నిర్వహించి విద్యార్థులతో ముఖాముఖిగా పాఠశాల దుస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు, విద్యార్థులు పాఠశాల సమస్యలపై ఏకరువు పెట్టారు, కేంద్ర ప్రభుత్వ ఉపాధ్యాయ బృందంతో ఆంగ్లభాష బోధనపై పరభాష ఉపాధ్యాయులతో విద్యాబోధనపై విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్ దృష్టికి వివరించారు. అనంతరం ఆదివాసి దినోత్సవ పురస్కరించుకొని వారి యొక్క కలను కలెక్టర్ ఎదురుగా ప్రదర్శించారు, అనంతరం ఉపాధ్యాయులతో పూర్తి వివరాలు తెలుసుకొని వారిపై ఆగ్రహం చెందారు కేంద్ర ప్రభుత్వం ఆదివాసి విద్యార్థుల అభివృద్ధి కొరకు ప్రత్యేకమైన నిధులతో విద్యను అందించాలని ఉద్దేశంతో పాఠశాల ను ఏర్పాటు చేశారు పాఠశాలలో జరుగుతు న్నటువంటి పరిణామాలపై ఆయన వారిపై మండిపడ్డారు, ఉపాధ్యాయులే వారికి తల్లిదండ్రులై విద్యాబోధన అందించాలి గాని వారికి అందిస్తున్న మెను ప్రకారం భోజనం ఏర్పాటు చేయాలన్నారు విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడితే ఇంటికి పంపించవలసి వస్తుందని హెచ్చరించారు, తహసిల్దార్ సుబ్రహ్మణ్యం తో నెలలో రెండు పర్యాయాలు పాఠశాలను సందర్శించి నివేదికలు అందించాలని రెవెన్యూ సిబ్బందికి వెల్లడించారు. కలెక్టర్ తో పాటు తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్ నాయుడు, పాఠశాల చైర్మన్ ఎం భవాని, వైస్ చైర్మన్ వేనాటి అర్జున్,తహసిల్దార్ సుబ్రహ్మణ్యం, డిప్యూటీ తహసిల్దార్, చంద్రబాబు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఏర్పాటు చేద్దాం

**విశాలాంధ్ర - పుంగనూరు:** పట్టణ పరిధిలో ఉన్న ఇండ్లపై వ్యాపార సముదాయాలపై ఈనెల 13 14 15 తేదీలలో జాతీయ జెండా ఏర్పాటు చేద్దాం అనే నినాదంతో పట్టణ పరిధిలోని ప్రముఖ స్వచ్ఛంద సేవ సంఘాలు శుక్రవారం రోజున సమావేశం కావడం జరిగింది ఈ సమావేశంలో లైన్స్ క్లబ్ రోటరీ క్లబ్ మానవాత సేవా సంస్థ క్షత్రియ సేవ సంఘం ఆర్యవైశ్య యువజన సంఘం శ్రీకృష్ణదేవరాయల సంఘం వివేకానంద యువజన సంఘం అమ్మ అన్నదాన సేవా సంఘం భవన నిర్మాణ కార్మిక సంఘం మాజీ సైనికుల సంఘం రెడ్డి జన సంక్షేమ సంఘం హిందూ దివ్యజాన జ్యోతి సంగం ఫ్రెండ్స్ సెటిల్ అసోసియేషన్ సంఘం హిందూ జాగరణ సమితి సంఘం మరియు ఏపీజే అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ పై ముఖ్య సంఘాల నాయకులు సభ్యులు పాల్గొని ఈ కార్యక్రమం పై పట్టణంలో ఉన్న ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని చేపడతామని నిర్ణయం తీసుకోవడం జరిగింది ఈనెల 12వ తేదీన పట్టణంలోని ఎన్ఎస్ పేటలో ఉన్న బసవరాజ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ నుండి అన్ని సంఘాల నాయకులు సభ్యులు పాల్గొని ప్రజలకు అవగాహన కలిపించే విధంగా13 14 15 తేదీల్లో ప్రతి సముదాయంపై జెండా ఏర్పాటు చేసుకునే విధంగా బైక్ ర్యాలీ గోకుల్ సర్కిల్ వరకు నిర్వహించి అక్కడ మానవహారం నిర్వహించడం జరుగుతుందని ఈ సంఘాల నాయకులు పేర్కొన్నారు నేటి సమాజానికి దేశభక్తిని పెంపొందించడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్న మాకు ప్రజల నుండి మద్దతు రావాలని కోరుకుంటున్నామన్నారు ఈ కార్యక్రమంలో దేశ ప్రేమికులంతా పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ శరన్ కుమార్ రెడ్డి త్రిమూర్తు రెడ్డి రాజారెడ్డి అయూబ్ ఖాన్ వెంకటేష్ నాన్ బాలమణి నరసింహులు బాబు టీవీఎస్ ప్రసాద్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ ఎగ్జామ్స్ కేటగిరి కింద ఎగ్జామ్స్ నిర్వహించాలి

విశాలాంధ్ర-తిరుపతి : శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ ఇయర్ వైస్ అండ్ సెమిస్టర్ వైస్ బ్యాక్లాగ్ సబ్జక్ట్స్ ఉన్నవాళు కి స్పెషల్ ఎగ్జామ్స్ కేటగిరి కింద ఎగ్జామ్స్ నిర్వహించాలని ఉపకులపతి ఆచార్య సిహెచ్ అప్పారావుకి యూనివర్సిటీ విద్యార్థి సంఘ నాయకులు గండికోట సుబ్రహ్మణ్యం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగార్జున, చంద్రగిరి నియోజకవర్గం తెలుగు యువత ఉపాధ్యక్షులు ఎస్ నాగేంద్రబాబు వినతి పత్రం సమర్పించడం జరిగింది దీనిపై స్పందించిన ఉపకులపతి సోమవారం న నోటిఫికేషన్ విడుదల చేస్తానని తెలిపారు.

## గూడూరు తహసీల్దార్‌గా చంద్రశేఖర్ బాధ్యతలు స్వీకరణ

**విశాలాంధ్ర - గూడూరు :** గూడూరు తహశీల్దార్ గా ఎస్. చంద్రశేఖర్ శుక్రవారం గూడూరు పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. తిరుపతి కలెక్టర్ కార్యాలయంలోని ఎలక్షన్ విభాగంలో పనిచేశారు. ఈయన సాధారణ బదిలీల్లో భాగంగా గూడూరు కి వచ్చారు. ఈయన గతంలో సైదాపురం , చిట్టమురు మండలాల్లో తాసిల్దార్ గా పనిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అనంతరం కార్యాలయ సిబ్బంది ఘన స్వాగతం పలికారు.

## విద్యార్థులు చదువుతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

### - నారాయణ కళాశాల డైరెక్టర్ దత్తాత్రేయ శర్మ.

**విశాలాంధ్ర - గూడూరు :** ఉన్నత స్థాయికి ఎదగడానికి ఇంజనీరింగ్ విద్యార్థి దశ ఎంతో ముఖ్యమని నేడు ఉన్న పోటీ ప్రపంచంలో విద్యతోపాటు స్కిల్ డెవలప్మెంట్ ఎంతో ముఖ్యమని నారాయణ కళాశాల డైరెక్టర్ దత్తాత్రేయ శర్మ అన్నారు.గూడూరు పట్టణంలోని నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో నూతనంగా బీటెక్లో చేరిన విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులతో యాజమాన్యం ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డైరెక్టర్ దత్తాత్రేయ శర్మ మాట్లాడుతూ నేడు ఉన్న పోటీ ప్రపంచంలో ఎంతో కష్టపడి చదువుకుంటేనే ఉన్నత స్థాయికి వెళ్తారని విద్యతోపాటు స్కిల్స్ డెవలప్మెంట్ క్రమశిక్షణ ఎంతో అవసరం అని అన్నారు నారాయణ ఇంజనీరింగ్ కళాశా లపై నమ్మకంతో మా కాలేజీని ఎంపిక చేసుకున్నందుకు అభినందనలు తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ రవి ప్రసాద్ మాట్లాడుతూ నారాయణ కళాశాల విలువలతో కూడిన విద్యను అందిస్తుందని విద్యార్థులు కూడా ఎంతో క్రమశిక్షణతో నాలుగు సంవత్సరాలు విద్యను అభ్యసిస్తే ఉన్నత స్థాయికి వెళ్తారని సూచించారు. ఈ సమావేశంలో దశరథ రామయ్య ,నీరజ ,విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భూ సమస్యలు పరిష్కరించండి

### – సీపీఐ నేతల వినతి

**విశాలాంధ్ర-తొట్టంబేడు:** తొట్టంబేడు మండల పరిధిలో గల భూ సమస్యలు పరిష్కరించాలని భారత కమ్యూనిస్టు పార్టీ నేతలు విజ్ఞప్తి చేశారు. తొట్టంబేడు మండల కార్యదర్శి రద్రపాక శ్రీనివాసులు ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దారు మధుసూదనరావును కలసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ ఏరియా కార్యదర్శి జనమాల గురవయ్య మాట్లాడు తూ... మండల వ్యాప్తంగా భూసమస్యలు అధికంగా ఉన్నాయన్నారు. తొట్టంబేడు, కారాకొల్లు, బోనుపల్లి, చేమూరుతో పాటు పలు గ్రామాల్లో సమస్యలు ఉన్నాయన్నారు. వాటిని వెంటనే పరిష్కరించాలని కోరారు గత ప్రభుత్వంలో రౌతుసూరమాల గ్రామ పరిధిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీకి చెందిన సుమారు 50 కుటుంబాల వారికి ప్రభుత్వం పట్టాదారు పాసు పుస్తకాలు ఇచ్చారన్నారు. ఆ భూమిని నమ్ముకొని నిరుపేదలు ఎండిన డొక్కలతో కూలి నాలి చేసుకొని జీవనం గడుపుతున్నారన్నారు. అలాంటి భూములను ప్రభుత్వ రికార్డులలో లబ్ధిదారుల పేర్లను రద్దు చేశారన్నారు. ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వకుండా ఎలా మారుస్తారని మండిపడ్డారు. వ్యవసాయ కార్మిక సంఘం ఏరియా కార్యదర్శి మించల శివకుమార్ మాట్లాడుతూ... కోనేరు రంగారావు సిఫారసు మేరకు ప్రతి కుటుంబానికి రెండు ఎకరాల సాగు భూమి ఇవ్వాలన్నారు. అదేవిధంగా కారాకొల్లు దళితులకు స్మశాన స్థలం దారి సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధనంజయులు,చంద్రశేఖర్,మాసారుపు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసి దినోత్సవం

**విశాలాంధ్ర-తిరుపతి :** శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం పరిపాలన భవనం వద్ద గిరిజన నవ సమాజ్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ పద్మనాభం వైస్ ప్రిన్సిపల్ శ్యామ్ మోహన్ డేవిడ్ మరియు జనసేన తిరుపతి ఇంచార్జ్ కిరణ్ రాయల్ మాట్లాడుతూ ఆదివాసులు అడవి తల్లి ముద్దుబిడ్డలు ఈ సమాజానికి మూలవారుసులని అసలువారుసులని ప్రాచీన చరిత్రకు సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమని నేడు ఈ ప్రపంచంలో దివాసులు లేని దేశం అంటూ లేదు అని ఆదివాసి జీవన శైలే కళాత్మకమైనది అని చెట్టుకు పుట్టుకు దగ్గర ఉన్న ఆదివాసులు అత్యంత సహజంగానే ఆటపాటలకు నిలువుగా ఉంటారని పేర్కొన్నారు ఆదివాసుల హక్కుల పరిరక్షణ కోసం ఈ దినోత్సవాన్ని నిర్వహించాలని 1994 లో ఐక్యరాజ్యసమితి ప్రకటించిందని ప్రతి సంవత్సరం ఆగస్టు 9వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని అంతరించిపోతున్న కాపాడుకోవాలని పేర్కొన్నారు గిరిజన నవ సమాజ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు శివ శంకర్ నాయక్ మాట్లాడుతూ తిరుపతి నగరంలో శ్రీహతీ రామ్ బావాజీ సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ మరియు ఇంటర్మీడియట్ జూనియర్ డిగ్రీ కళాశాలలు నిర్మించాలని ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా సెలవు దినంగా ప్రకటించాలని ఆదివాసి ఏజెన్సీ ప్రాంతాల్లో మెరుగైన విద్యా వైద్యం అందించాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జీఎన్ఎస్ నాయకులు సునీల్ నాయక్, హనుమంతు నాయక్, సురేంద్ర చంద్ర నాయక్, సురేష్ నాయక్, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## 18న తిరుచానూరులో వేరికోస్ వెయిన్స్ ఉచిత మెగా వైద్య శిబిరం

### - పోస్టర్, కరపత్రాల ఆవిష్కరణ

**విశాలాంధ్ర-తిరుపతి :** ఆగస్టు 18న ఆదివారం భువనేష్ కనస్ట్రక్షన్స్ అండ్ డవలపర్స్ వారి ఆధ్వర్యంలో మెగావిన్ వాస్క్యులర్ కేర్ ఏర్పాటు చేసిన వేరికోస్ వెయిన్స్ ( కాళ్ళలో సిరల వాపు వ్యాధి) ఉచిత మెగా వైద్య శిబిరం వివరాలతో కూడిన పోస్టర్లు, కరపత్రాలను శుక్రవారం ఆవిష్కరించారు. ఆసుపత్రి వైద్యులు డాక్టర్ పి. విజయకుమార్, డా. హరీష్ రాజకుమార్, ఇఎస్ఐ ఆసుపత్రి విశ్రాంత సూపరింటెండెంట్ డాక్టర్ కె. బాలశంకర రెడ్డి,భువనేష్ కనస్ట్రక్ష న్స్ ఎండీ వి. మల్లికార్జున్, రాజగోపాలరెడ్డి కె. శంకర్‌రాజు, చార్మిల తదితరులు వీటిని భువ నేష్ కనస్ట్రక్షన్స్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా డాక్టర్ పి. విజయకుమార్ మాట్లాడుతూ 18వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుంచి భువనేష్ కనస్ట్రక్షన్స్ కార్యాలయ ఆవరణలో నిర్వహించే వేరికోస్ వెయిన్స్ ఉచిత మెగా వైద్యశిబిరంలోతనతోపాటు మెగావిన్ ఎండీ డాక్టర్ వినయ్ న్యాపతి, డాక్టర్ హరీష్ రాజకుమార్ ,ఇతర సిబ్బంది పాల్గొని సేవలందిస్తారని తెలిపారు. కాళ్లలో నరాల వాపు, నడవడానికి ఇబ్బంది వంటి సమస్యలు ఉన్నవారు శిబిరానికి రావాలని, అవసరమైన వారికి అందుబా టులో ఉన్న మందులు కూడా ఉచితంగా అందజేస్తామని చెప్పారు. భువనేష్ కనస్ట్రక్షన్స్ ఎండీ వి. మల్లికార్జున మాట్లాడుతూ అరుదైన ఈ వైద్యశిబిరాన్ని ఉపయోగిం చుకోవాలని కోరారు. ఇఎస్ఐ ఆసుపత్రి విశ్రాంత సూపరింటెండెంట్ డాక్టర్ కె. బాలశంకర రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో వేరికోస్ వెయిన్స్ బాధితులు ఎక్కువగా ఉన్నారని, బెంగుళూరు, చెన్నై లనుంచి వచ్చే నిపుణులైన డాక్టర్ల సేవలను వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్లు గిరిధర్, సురేష్‌వర్మ , పళణి తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నతమైన ఆశయాలతో విద్యను అభ్యసించాలి : డాక్టర్ ఎన్.సుధాకర్ రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : కరకంబాడి మార్గమధ్యంలో ఉన్న శ్రీ వెంకటే శ్వర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల నందు ఇంజనీరింగ్ ఈసీఈ విభాగం మొదటి సంవత్సరం చేరిన విద్యార్థిని విద్యార్థులకు ఆహ్వానం పలుకుతూ 'నాంది 2క24 ' పేరుతో శుక్రవారం ఓరియంటేషన్ కార్యక్రమం (అవగాహన సదస్సు) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వేలూరు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కి చెందిన ఆచార్యులు డాక్టర్ ఆదిభట్ల శ్రీదేవి మాట్లాడుతూ కోవిడ్ కి ముందు ఎలక్ట్రానిక్స్ సెమీకండక్టర్స్ చిప్స్ తయారీ కోసం చైనా పై ఆధారపడే వాళ్ళమని అయితే ప్రస్తుతం భారతదేశంలో సెమీ కండక్టర్స్ ఎలక్ట్రానిక్ చిప్స్ తయారు చేయడం ప్రారంభించిందని కావున ఈసీఈ చదివే విద్యా ర్థులకు అవకాశాలు గణనీయంగా పెరిగాయని ఆయన తెలిపారు. అనం తరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మొద టగా విద్యార్థులకు కళాశాల తరపున స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నతమైన ఆశయాలతో విద్యను అభ్యసించాలని అప్పుడే మనం అనుకున్న స్థాయికి ఎదగ గలుగుతాం అని ఆయన అన్నారు. మనం చదివిన చదువు మరొ కరికి ఉపయోగపడే విధంగా మనం ఎదుగుతూ పక్కన వాళ్ళకి సహాయం చేసినప్పుడే మనం చదివిన చదువుకి సార్థకం ఉంటుం దన్నారు. ఇంజనీరింగ్ చదివే విద్యార్థులకు అవకాశాలు మెండుగా ఉన్నాయని కావున ప్రతి విద్యార్థి అకుంఠిత దీక్షతో విద్యనభ్యసించి మంచి ఫలితాలతో ఉత్తీర్ణులు కావాలని ఆయన ఆకాంక్షించారు. ఇంజనీరింగ్ కోర్సులో ఎంతో అనుభవం, పరిజ్ఞానం పొంది పంచుకుంటారని ఆయన తెలియ జేశారు. తమ విద్యాసంస్థలో విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధి కోసం కళాశాల యాజమాన్యం తీసుకుని చర్యల గురించి, కళాశాల ప్రాముఖ్యతను వివరించారు. అత్యున్నతన ప్రమాణాలతో ఏటా ప్రాంగణ ఎంపికలలో ఉత్తమ స్థాయి ప్రదర్శనతో ఎస్వీ కళాశాలలు గణనీయమైన వృద్ధిని సాధిస్తూ ముందుకు పోతున్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ఇంజనీరింగ్ కళాశాలతో పోల్చుకుంటే ఎక్కడ లేనంత విధంగా ఎస్వీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాల అత్యధికంగా మొదటి విడత లోనే సీట్లు పూర్తయ్యా యని ఆనందం వ్యక్తం చేశారు. గత సంవత్సరం 2100కు పైగా విద్యా ర్థులు ప్రాంగణ ఎంపికలలో ఉద్యోగాలు పొందారని కొనియాడారు. అనంతరం ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ డి. శ్రీనివాసులు రెడ్డి మాట్లాడు తూ ఇంజనీరింగ్ చదివేందుకు తమ కళాశాలను ఎంపిక చేసుకున్నం దుకు కళాశాల తరపున విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. అనంతరం కళాశాలలోని మౌలిక వసతుల గురించి వివరించారు. కళాశాలలోని లాబరేటరీ లు, లైబ్రరీ, ప్లేగ్రౌండ్ , కంప్యూటర్ ల్యాబ్ అదేవిధంగా కళాశాలలో జరుగుతున్నటువంటి క్యాంపస్ ప్లేస్మెంట్స్ మరి యు శిక్షణా తరగతులు గురించి క్షుణ్ణంగా తెలియజేశారు. విద్యార్థు లకు తమ సబ్జెక్టులలో ఎటువంటి సందేహాలు వచ్చిన వెంటనే ఉపాధ్యాయుని అడిగి తెలుసుకోవాలని ఎవరు కూడా భయపడాల్సిన అవసరం లేదని, ప్రతి ఒక్క విద్యార్థి కలిసిమెలిసి ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ డాక్టర్ ఎం. ఏ. కె .ఆజాద్ , సమన్వయకర్త డాక్టర్ జి పద్మప్రియ, కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కళాశాల చైర్మన్ గంగిరెడ్డి, వైస్ చైర్మన్ ప్రకాష్ అంబవరం ,ప్రదీప్ అంబవరం నూతన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

## సూళ్లూరుపేట సిఐగా మురళీకృష్ణ బాధ్యతలు

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : తిరుపతి జిల్లా సూళ్లూరుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ గా శుక్రవారం మురళీకృష్ణ బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా గుంటూరు రేంజ్ వీఆర్లో పనిచేస్తూ బదిలీపై సూలూరుపేటకు వచ్చినట్లు సిఐ మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక శక్తులను అణచివేస్తూ పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు పరిష్కరిస్తానని, సర్కిల్ పరిధిలో ఈవ్ టీజింగ్, మద్యపానము, మారక ద్రవ్యాలు , శాంతి భద్రతలకు అత్యంత ప్రాముఖ్యత ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఇక్కడ విధులు నిర్వహిస్తు బదిలీ అవుతున్న సిఐ మధుబాబు, పోలీసు సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఏఎస్ఐగా పదోన్నతి పొందిన మహేంద్రకు ఘన సన్మానం

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని తాటిమాకుల పాలెంకు చెందిన మహేంద్ర చాలాకాలంగా పుంగనూరు పోలీస్ స్టేషన్ నందు హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తూ ఏఎస్ఐగా పదోన్నతి పొందడంతో ఆయనను రాయల్ పీపుల్స్ ఫ్రంట్ జిల్లా కన్వీనర్ హేమంత్ రాయల్ నియోజవర్గ కన్వీనర్ పోగుల జనార్దన్ రాయల్ నియోజవర్గ గౌరవ అధ్యక్షులు నానుబాల కుమార్ పూల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకమైన సమాజ నిర్మాణం విద్యార్థులకే సాధ్యం

విశాలాంధ్ర - గంగవరం : ఆరోగ్యకమైన సమాజాన్ని నిర్మించడం విద్యార్థులకే సాధ్యమని పలమనేరు డీ ఎస్ పీ విష్ణు రఘువీర్ అన్నారు. శుక్రవారం స్థానిక మదర్ థెరిసా డిగ్రీ కళాశాలలో విద్యార్థులు మత్తుకు బానిస కాకుండా మంచి అలవాట్లు ఎలా అలవర్చుకోవాలనే విషయాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశనుండి క్రమశిక్షణ, నిజాయతీ, ఉపాధ్యాయులపై గౌరవం, తెల్లి తండ్రుల భాధను గుర్తించినవుడు విద్యార్థుల మంచి సమాజం నిర్వహించడం జరుగుతోందని అన్నారు. కార్యక్రమం లో కళాశాల కరెస్పాండ్ రవీంద్ర బాబు, అకాడమిక్ అడ్వైసర్ రాజేంద్ర రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## సాయి సద్గురు ఫ్యూయల్ స్టేషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే నాని

విశాలాంధ్ర - చంద్రగిరి: పూతలపట్టు - నాయుడుపేట జాతీయ రహదారి పక్కన చంద్రగిరి మండలం కల్ రోడ్డుపల్లి సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన సాయి సద్గురు ఫ్యూయల్ స్టేషన్ ను శు క్రవారం ఎంఎల్ఏ పులివర్తి నాని చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. ఐతేపల్లికి చెందిన క్లాస్ 1 కాంట్రాక్టర్ ఏ.వి.రమణమూర్తి ఏర్పాటు చేసిన ఈ పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఇక్కడికి చేరుకున్న ఎంఎల్ఏ పులివర్తి నాని, పులివర్తి సుధారెడ్డి, పులివర్తి వినీల్ ను మాజీ జెడ్పీటిసి సరిత రవణమూర్తి దంపతులు, ఎంపిటిసి ఏ.సి. శేఖర్ దంపతులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ చేతుల మీదుగా ఫ్యూయల్ స్టేషన్ ను ప్రారంభించారు. పారిశ్రామిక రంగంలో తనకంటూ ప్రత్యేకతను కలిగిన ఏ.వి.రమణమూర్తి నియోజకవర్గంలో ఇప్పటికే ఒక ఫ్యూయల్ స్టేషన్ భాకరాపేట మార్గంలో నిర్వహిస్తున్నారు. మరోమారు పూతలపట్టు నాయుడుపేట జాతీయ రహదారిపై పక్కన ఫ్యూయల్ స్టేషను ప్రారంబించడం పట్ల కొంత మందికైనా ఉపాధి ఇవ్వగలిగినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వల్లినేని సుబ్రమణ్యం నాయుడు, ఏజి పల్లి బాల, గౌసేభాషా, లోకాద్రి నాయుడు, చెంచయ్య, వలపల దశరథ నాయుడు, హేమాంబరధరరావు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర - పాలసముద్రం: వ్యవసాయ పద్ధతులపై రైతులకు శు క్రవారం నాడు ఎస్ కే ఆర్ పురం గ్రామపంచాయతీ పరిధిలో రైతులతో జరిగిన సమావేశంలో జిల్లా సహాయ వ్యవసాయ సంచాలకులు టీవీ నాగపద్మజి మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు ప్రకృతి వ్యవసాయం గురించి అవగాహన పెంచుకొని పంటలు పండిస్తే అధిక లాభాలు పొందవచ్చునని అదేవిధంగా ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించుకోవాలని తద్వారా భూమికి ఎంత మోతాదులో ఎరువులు వాడాలో తెలుస్తుంది అన్నారు తరు వాత అడవి పందుల నివారణకు పొలం చుట్టూ కందకాలు తొవ్వించు కోవాలని కంచ ఏర్పాటు చేసుకోవాలని పొలం చుట్టూ కుళ్ళిన కోడిగుడ్ల ద్రవం పిచికారి చేసుకోవాలని దీంతో అడవి పందుల నుంచి పంటను రక్షించుకోవచ్చునని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఢిల్లీ ప్రసాద్ వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సోమల తహసీల్దార్‌గా బెన్ని రాజ్

విశాలాంధ్ర - సోమల : సోమల మండలంలో ఎన్నికల ఫలితాలు అనంతరం నూతన తహశీల్దార్‌గా బెన్ని రాజ్ పదవిభాధ్యతలును శు క్రవారం స్వీకరించారు కార్యాలయం సిబ్బం ది సాదరంగా ఆహ్వానించి శాలువా తో సత్కరించారు. ఈ సందర్భంగా కార్యాలయం సిబ్బంది తో మాట్లాడుతూ ప్రజలు తమ తమ సమస్యల తో కార్యాలయం వచ్చు భాదితులు తో మమేకం తో మెలగాలని సూచించారు. సత్వరం వారి సమస్యలు ను పరిష్కరించ వలెనని తెలిపారు.మీ కు ఏమైనా అవగాహన లేకుంటే అలాంటి సమస్యలుంటే తక్షణం పై అధికారులు కు తెలియ జేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.టి.రామ మూర్తి ,ఆర్.ఐ.శు భకుల్లా విఆర్ ఓ లు మరియు వి.ఆర్.ఏ లు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ విజ్ఞప్తికి స్పందించిన ప్రభుత్వం

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : విజయపురం మండలం కోసలనగరం పారిశ్రామిక వాడ నందు పరిశ్రమల స్థాపన అవకాశాలు గురించి నగరి నియోజకవర్గ శాసనసభ్యులు గాలి భాను ప్రకాష్ ఇటీవల ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ,సంబంధిత మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ కలిసి పరిశ్రమలు ఏర్పాటు,యువతకు ఉపాధి అవకాశాల కల్పన విజ్ఞప్తి చేశారు .ఈ నేప థ్యంలో పరిశ్రమల శాఖ సెక్రటరీ యువరాజ్ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఏపీఐఐసి అధికారులతో కలిసి శుక్రవారం కోసలనగరం పారిశ్రామిక వాడను పరిశీలించారు.ఏపీఐఐసి ఆధ్వర్యంలో ఉన్న భూములు, పారిశ్రామిక యూనిట్లు ఏర్పాటు గురించి చర్చించారు.

## ఆరోగ్యం, విద్య అందరికీ ముఖ్యం

- శ్రీకాళహస్తి సీనియర్ సివిల్ జడ్జి బేబీ రాణి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ప్రతి ఇంట్లోనూ ఆరోగ్యం, విద్య తప్పనిసరిగా ఉండాలని, మన ఆరోగ్యం మనమే జాగ్రత్తగా చూసుకోవాలని ఆరోగ్యం, విద్య గురించి శ్రీకాళహస్తి సీనియర్ సివిల్ జడ్జి బేబీ రాణి తెలియజేశారు. హైకోర్టు, 12వ వాదనవు జిల్లా జడ్జి ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి పట్నంలోని లంక మిట్ట లో శుక్రవారం మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ముందుగా న్యాయమూర్తి బేబీ రాణి మెడికల్ క్యాంపును ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ హైకోర్టు ఆదేశాల మేరకు గిరిజనులకు వారి హక్కుల పరిరక్షణపై అవగాహన కల్పించారని, ప్రస్తుత పరిస్థితులలో ప్రతి ఇంట్లోనూ ఆరోగ్యం, విద్య తప్పనిసరిగా ఉండాలని, మన ఆరోగ్యం మనమే జాగ్రత్తగా చూసుకో వాలి తెలిపారు. అలాగే విద్య మన సంస్కారాన్ని, మన కుటుంబాన్ని కాపాడుతుందని తెలిపారు. బాల్య వివాహాల నిర్మూలించాలన్నారు. మీకేమైనా సమస్య ఉంటే ఒక అర్జీ రాసి కోర్ట్ లో అందించినచో మీకు ఉచిత సలహాలు, సూచనలు అందిస్తారని తెలిపారు. ఈ మెడికల్ క్యాంపును లంకమిట్ట వాళ్ళు ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి సీనియర్ సివిల్ జడ్జి బేబీ రాణితోపాటు పోలీస్, మునిసిపల్ శాఖ అధికారులు, న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు, కోర్టు సిబ్బంది, శ్రీకాళహస్తి ప్రభుత్వ వైద్యశాల డాక్టర్, సిబ్బంది, లంక మిట్ట నివాసులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకోవాలి

### పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్

**విశాలాంధ్ర - చిత్తూరు:** విద్యార్థులు అందుబాటులో ఉన్న వనరులు మౌలిక వసతులను అందిపుచ్చుకోవాలని పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ తెలిపారు. విజయం విద్యాసంస్థల ఆధ్వర్యంలో కొత్తగా స్థాపించిన విజయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఓరియంటేషన్ ప్రోగ్రాం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల్లో పోటీ తత్వం ఉండాలన్నారు. విద్యారంగంలో విజయం సంస్థకు అపార అనుభవం ఉందని కొనియాడారు. ఎస్వీ యూనివర్సిటీ రిజిస్టర్ భూపతి నాయుడు మాట్లాడుతూ విజయం విద్యా సంస్థల ప్రయాణం మరింతగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయం విద్యా సంస్థల అధినేత తేజ మూర్తి, అకాడమిక్, డైరెక్టర్ శైలజ మూర్తి, ప్రిన్సిపల్ గోపి తదితరులు పాల్గొన్నారు.

## పీపుల్స్ ఫ్రంట్ ఆర్పిఎఫ్ మండల అధ్యక్షుడిగా లోకేష్ రాయల్

**విశాలాంధ్ర-పుంగనూరు:** పుంగనూరు మండలం రాయల్ పీపుల్స్ ఫ్రంట్ ఆర్పిఎఫ్ మండల అధ్యక్షుడిగా బంట్రోతు లోకేష్ రాయల్‌ని నియమిస్తూ శుక్రవారం తిరుపతి కేంద్ర కార్యాలయం నందు జాతీయ అధ్యక్షులు తిరుమల శెట్టి రెడ్డి శేఖర్ రాయల్ అధికారికంగా ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా వారికి చిత్తూరు జిల్లా అధ్యక్షులు పూల హేమంత్ కుమార్ రాయల్ వీరికి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా లోకేష్ రాయల్ మాట్లాడుతూ భవిష్యత్తులో బలిజ కుల పోరాటంలో తనవంతు కృషి చేస్తానని కుల అభివృద్ధికి పాటుపడతానని తెలియజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు నానాబాల కుమార్ రాయల్, నియోజకవర్గ అధ్యక్షుడు పోగుల జనార్దన్ రాయల్, పూల భాస్కర్ రాయల్, రాయల్ మనోహర్ ఆనందరాయల్ తదితర బలిజ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వీర సైనికుల సేవలు విలువ కట్టలేనివి

**విశాలాంధ్ర-తిరుపతి సిటీ:** కార్గిల్, శ్రీలంక అంతర్ యుద్ధంలో వీరోచితంగా పోరాడిన సైనికులు, వారి కుటుంబ సభ్యులను సెట్విన్, ఆర్కియాలజీ, యువజన సర్వీసుల శాఖ అధికారులు ఘనంగా సత్కరించారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మన యుద్ధాల్లో ఈరోచితంగా పోరాడిన సైనికులను వారి కుటుంబ సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో తిరుపతి సెట్విన్ మేనేజర్ మోహన్ కుమార్, డీఎస్ డీఓ సయ్యద్ పాల్గొని అమరవీరుల సేవలను కొనియడారు. వీర సైనికులు తమ కుటంబ సభ్యులకు దూరంగా ఉంటూ అత్యంత క్లిష్టమైన వాతావరణంలో నివసిస్తూ దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించడం గొప్ప విషయమని అన్నారు. అమరవీరుల సేవలు వెలకట్టలేనివని సన్మానించుకోవడం గొప్ప విషయం అన్నారు. యుద్ధ రంగంలో విరోచితంగా పోరాడి, శత్రువులను ఓడించి దేశ ప్రతిష్ఠత, గౌరవాన్ని నిలబెట్టారని కొనియాడారు. అమరవీరుల క్రమ శిక్షణ, ధైర్య సాహసాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. అనంతరం 12 మంది సైనికులను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఆనంద రెడ్డి, సుధాకర్ రెడ్డి, శివ కుమార్ పాల్గొన్నారు.

## అక్కరపాక చెరువుకు మరమ్మతులు

**విశాలాంధ్ర-దొరవారి సత్రం:** దొరవారి సత్రం మండల పరిధిలోని అక్కర పాక గ్రామ సమీపంలో ఉన్న చెరువుకి మరమ్మతుల పనులను టిడిపి నాయకులు చేపట్టారు. గత ప్రభుత్వంలో తుఫానుకు దెబ్బతిన్న 17 చెరువులకు ఎఫ్‌డిఆర్ స్కీం ద్వారా ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. దీంతో మంజూరైన చెరువు పనులను యంత్రాల సహాయాలతో పనులు చేపట్టారు. ఇందులో భాగంగా రెండు రోజుల నుండి అక్కర పాక గ్రామంలో ఉన్న చెరువు పనులను టిడిపి నాయకుడు సమాధి సుబ్రహ్మణ్యం చేపట్టారు. గతంలో ఈయన ఆయకట్ట అధ్యక్షుడుగా ఉన్నప్పుడు ఈ చెరువులో తూములు, పనులను చేశారు. మళ్లీ 28 ఏళ్ల తర్వాత టిడిపి నాయకుడిగా చెరువు పనులను చేయడంతో గ్రామాలలో ఉన్న ప్రజలు సుబ్రహ్మణ్యంతోనే చెరువు బాగుపడుతుందని ఆయనను కొనియాడారు.

## రాజ్యాంగ నిర్మాతపై రాజకీయ కక్షా..?

- సామాజిక న్యాయ మహా శిల్పంపై దాడి హేయమైన చర్య..!
- సమగ్ర విచారణ చేసి బాధ్యులను శిక్షించాలి
- శాంతియుత నిరసన వ్యక్తం చేసిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

**విశాలాంధ్ర-తిరుపతి రూరల్:** గత ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన సామాజిక న్యాయ మహా శిల్పంపై పచ్చ మూకల దాడి హేయమైన చర్య అంటూ తుడా మాజీ ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు. విజయవాడలోని సామాజిక న్యాయ మహా శిల్పంపై దాడిని ఖండిస్తూ శుక్రవారం తిరుపతి రూరల్ మండలం పేరూరు పంచాయతీ పరిధిలోని హరిజనవాడ వద్ద ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన తర్వాత శాంతి యుత నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మోహిత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర విజయవాడలోని సామాజిక న్యాయ మహా శిల్పంపై గురువారం రాత్రి దాడి జరగడం, నగర పోలీసులకు సమాచారం వెళ్లినా సకాలంలో స్పందించకపోవడం చూస్తుంటే ప్రభుత్వ ప్రోద్బలం ఉందన్న అనుమానాలు వస్తున్నాయి అన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాలపై కూడా రాజకీయ కక్షలకు దిగడం ఇప్పటి వరకు దేశ చరిత్రలో ఎక్కడా జరగలేదన్నారు. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వానికి చెందిన దర్యాప్తు సంస్థలతో సమగ్ర విచారణ చేయించి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం గ్రామ పంచాయతీ సర్పంచ్ దామినేటి కేశవులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాల్సిన ప్రభుత్వం ఇంత దుర్మార్గంగా వ్యవహరిస్తూ సామాజిక న్యాయ మహా శిల్పంపై దాడికి పాల్పడటం సిగ్గు చేటన్నారు. ఈ దురాగతాన్ని పార్టీలకు అతీతంగా ప్రజలందరూ ఏకమై ముక్త కంఠంతో ఖండించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు చెంచు మోహన్ యాదవ్, ఉప సర్పంచ్ పరందామరెడ్డి, పార్టీ నేతలు ప్రసాద్, చంద్రశేఖర్, గంగిరెడ్డి, రవి, రాజారెడ్డి, శశిధర్‌లతో పాటు మరి కొంత మంది యువకులు పాల్గొన్నారు.

## పంట కోత ప్రయోగాలు, ఈ-పంట నమోదుపై శిక్షణ

**విశాలాంధ్ర - తిరుపతి సిటీ:** జిల్లాలో ఖరీఫ్ 2024 పంట కోత ప్రయోగాలు, ఈ పంటల నమోదుపై వ్యవసాయ, అనుబంధ శాఖ అధికారులకు జిల్లా సహాయ వ్యవసాయ అధికారి ధనంజయ రెడ్డి శిక్షణ ఇచ్చారు. జిల్లా ప్రణాళిక కార్యాలయం ఏడీ వెంకటేశ్వర్లు, ఎన్.ఎస్.ఎస్.ఓ అధికారి ప్రశాంతి ఆధ్వర్యంలో కలెక్టరు కార్యాలయంలో ఈ శిక్షణ కార్యక్రమం జరిగింది. శిక్షణలో మండల వ్యవసాయ అధికారులు, ఉద్యాన శాఖ అధికారులు, ఏఎస్ఓలు, డీవైఎస్ఓలు చేయవలసిన కార్యక్రమాల గురించి విపులంగా వివరించారు. పంట కోత ప్రయోగాల పై ప్రణాళిక వ్యవస్థ అనుబంధ శాఖల సిబ్బందికి జిల్లా స్థాయిలో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారులు అడిగిన సందేహాలను నివృత్తి చేసారు. అలాగే ఖరీఫ్ 2024-25లో సాగు చేసిన పంటలను ఈ పంట యాప్ లో నమోదు చేసుకోవడంపై మండల వ్యవసాయ అధికారులకు, ఉద్యాన శాఖ అధికారులకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో డివిజన్ ఏడీఏలు, మండల వ్యవసాయ అధికారులు, ఉద్యాన శాఖ అధికారులు, ఏఎస్ఓలు, డీవైఎస్ఓలు పాల్గొన్నారు.

## ముక్కంటి సేవలో రైల్వే ఐజీ

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని శుక్రవారం దక్షిణ మధ్య రైల్వే ఐజీ అరోమ సింగ్ ఠాగూర్ కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ తనిఖీదారు హరిబాబు యాదవ్, పీఆర్వో రవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయానికి సహకరించండి

### విద్యుత్ శాఖ ఏఈ జగదీశ్వర్

**విశాలాంధ్ర-దొరవారిసత్రం:** దొరవారిసత్రం మండల పరిధిలోని గ్రామాల్లో శనివారం ఉదయం 8 నుండి 12 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ జగదీశ్వర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. రెండో శనివారం కావడంతో దొరవారిసత్రం విద్యుత్ సబ్ స్టేషన్ నందు మరమ్మతులు చేస్తున్నామన్నారు. ఈ విద్యుత్ అంతరాయానికి ప్రజలందరూ సహకరించాలని సూచించారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఇన్వెస్టిచర్ వేడుకలు

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** స్థానిక శ్రీరాం నగర్ కాలనీలోని శ్రీ చైతన్య పాఠశాలలో ఇన్వెస్టిచర్ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు హెడ్ బాయ్, హెడ్ గరల్, డిప్యూటి హెడ్‌బాయ్, డిప్యూటి హెడ్ గరల్, స్పోర్ట్స్ కెప్టెన్, సిసిఏ కెప్టెన్, హౌస్ కెప్టెన్స్ 1, డిప్యూటి కెప్టెన్స్‌కు ఎన్నికలు నిర్వహించగా విద్యార్థులచే ఎన్నుకోబడిన విద్యార్థులకు పాఠశాలలో ఇన్వెస్టిచర్ వేడుకలు శుక్రవారం జరిగాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్. రూపాదేవి మాట్లాడుతూ చిన్న వయస్సు నుంచి న్యాయకత్వ లక్షణాలు విద్యార్థులకు కలిగి ఉండాలని తెలియజేశారు. ఎన్నికైన విద్యార్థులకు ప్రిన్సిపాల్ అభినందనలు తెలియజేశారు. అనంతరం ఎజిఎం సురేష్ మాట్లాడుతూ పిల్లలకు చదువుతో పాటు క్రమశిక్షణ, న్యాయకత్వ లక్షణాలు, పాఠశాల బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని తెలియజేస్తూ విద్యార్థులకు ప్రశంశలు, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ బాలాజీ, డీన్ సుబ్రమణ్యం, ఇన్ చార్జులు థామస్, త్రివేణి, కల్పన, పీఈటీ, హౌస్ మాస్టర్, అహ్మద్జ్, భాను, వంశీ, రేఖ, ఎజో సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీపై డ్రిప్ స్ప్రింక్లర్

**విశాలాంధ్ర-గంగవరం:** బిందు సేద్యం రైతులకు నీరు, ఎరువులు ఆదా చేసేందుకు సహాయపడుతుందని ఉద్యాన శాఖ అధికారి శివకుమార్ అన్నారు. శుక్రవారం కల్లుపల్లి గ్రామంలో ఉద్యానం పంట పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రైతులు తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేసి ఎక్కువ దిగుబడి పొందవచ్చుబిందు సేద్యం కోసం సన్నకారు మరియు చిన్న రైతులకు 90 శాతం సబ్సిడీ. ప్రతి రైతుకు రూ.2.18 లక్షలకు మించకుండ.బిందు సేద్యం కోసం 5 నుండి 10 ఎకరాల భూమి ఉన్న పెద్ద రైతులకు 70శాతం సబ్సిడీ. ప్రతి రైతుకు రూ. 3.36 లక్షలకు మించకుండ స్ప్రింక్లర్ నీటిపారుదల కోసం సన్నకారు మరియు చిన్న రైతులకు 55శాతం సబ్సిడీ. ఇతర పెద్ద రైతులకు 45 శాతం సబ్సిడీ ఏడేళ్ల క్రితం డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు తీసుకున్న రైతులు కూడా సబ్సిడీ పొందేందుకు అర్హులు.బిందు సేద్యం పరికరాలు అవసరమైన రైతులు ఆధార్ కార్డు, 1బి మరియు రైతు మొబైల్ నంబర్‌తో పాటు రైతు సేవా కేంద్రానికి వెళ్లి నమోదు చేసుకోవచ్చు. ఆమోదించబడిన 14 సంస్థలకు చెందిన మైక్రో ఇరిగేషన్ కంపెనీని ఎంచుకోవడానికి రైతులకు స్వేచ్ఛ ఉంది. పుంగనూరు డివిజన్ మండలాలు బి హెక్టార్లలో మండలాల వారీగా పుంగనూరు 1000 సోమల 700 పెద్దపంజాణి 900 గంగవరం 800 చౌడేపల్లి 800 సదుము 600 పులిచెర్ల 600 రొంపిచెర్ల 800 రెవెన్యూ వెబ్‌ల్యాండ్‌లోని భూమి విస్తీర్ణం ఆధారంగా సబ్సిడీని నిర్ణయిస్తారు. సూక్ష్మ నీటిపారుదల పరికరాలు మంజూరైన తర్వాత రైతు వారి మంజూరు ఆర్డర్‌లో రైతుకు ఇవ్వబడే ఖాతా నంబర్‌కు డిమాండ్ డ్రాఫోన్‌పే గూగుల్ పే ద్వారా నాన్ సబ్సిడీని చెల్లించవచ్చునన్నారు.

## గురూజీ ఆశ్రమం అన్న ప్రసాద వితరణ

విశాలాంధ్ర-రామచంద్రాపురం: మండలంలోని సిరామాపురంలో నిర్వహిస్తున్న మహాభారత వార్షికోత్సవంలో రెండవ రోజైన శుక్రవారం స్థానిక సిద్దేశ్వర తీర్థం బ్రహ్మర్షి గురువా నంద గురూజీ ఆశీస్సులతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అర్చకులు మార్కండేయ ద్రౌపతి మాతను సుప్రభాత సేవతో మేల్కొలిపి నిత్య పూజలు ప్రారంభించారు. చుట్టుగుంట కట్టపైన పోతురాజుల వారి విగ్రహానికి పవిత్ర జలాన్ని సేకరించి అమ్మవారి తీర్థానికి ఉపయోగించారు. మధ్యాహ్నం అనసూయ భాగవతారిణి చే సంతన మహారాజు కళ్యాణం భీష్మ జననం అంబా అంబికా అంబాలిక స్వయంవరం వంటి ఘట్టాలను హరికథగా ఆలాపించారు. భక్తులకు గురూజీ ఆశ్రమం పెద్ద ఎత్తున అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈనెల 26వ తేదీ మహాభారత ఉత్సవాల ముగింపు వరకు ప్రతిరోజు గురూజీ ఆశీస్సులతో అన్న ప్రసాద వితరణ చేయనున్నట్లు ఆశ్రమం మేనేజర్ రాంప్రకాష్ తెలియజేశారు. భక్తులు ప్రతిరోజు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ద్రౌపతి మాత కృపకు పాత్రులు కాగలరని ఆశ్రమ నిర్వాహకులతో పాటు, గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. సాయంత్రం ద్రౌపతి మాతకు పంబల మేళాల మధ్య సంధ్య పూజ కార్యక్రమం నిర్వహించారు. ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులకు దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందించారు.

## శ్రీ ద్రౌపది దేవి సమేత ధర్మరాజుల వారి బ్రహ్మోత్సవాలలో నగరి ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: పుత్తూరు కార్మికుల న్యూస్ ఆగస్టు 8 పుత్తూరు పట్టణంలో శ్రీ ద్రౌపతి దేవి సమేత ధర్మరాజుల వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో కామదేను వాహనంపై రుక్మిణి సత్యభామ సమేత శ్రీకృష్ణుని ఊరేగింపులో పాల్గొన్న నగరి నియోజకవర్గ శాసనసభ్యులు గాలి భాను ప్రకాష్ అనంతరం ఆలయంలోని శ్రీ ద్రౌపతి దేవి ధర్మరాజుల స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## డిప్యూటీ తహసీల్దారుకు సన్మానం

విశాలాంధ్ర-దొరవారిసత్రం: దొరవారిసత్రం డిప్యూటీ తహసీల్దారు గోపిరెడ్డిని శుక్రవారం ఎంఈవో కిష్టయ్య, తన స్నేహితులు శాలువా కప్పి సన్మానం చేసి స్వీట్స్ తినిపించారు. అనంతరం ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. మనసు ఉన్న మహారాజు డిప్యూటీ తహసీల్దారు గోపిరెడ్డి అన్నారు. ఎదిగేకొద్ది ఒదగాలి అనే సామెతకు నిదర్శనం తహసీల్దారు గోపిరెడ్డి అని ఎంఈవో కిష్టయ్య అన్నారు. అనంతరం డీవిసత్రంలో గ్రామ రెవెన్యూ భూ సమస్యను పరిష్కరించి పేద ప్రజల మనస్సులో చిరస్థాయిలో నిలిచారన్నారు. ఇతనితోనే ఈ మండలంలో నేను కూడా పనిచేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి రూరల్ మండలం ఎర్రగుడిపాడు ప్రాథమిక పాఠశాల ఆవరణలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా తిరుపతి జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఫీల్డ్ ఆఫీసర్ జాన్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ప్రత్యేక సౌకర్యములు పథకాలు గురుంచి క్లుప్తముగా తెలిపారు ఎర్రగుడిపాడు ప్రాథమిక పాఠశాలలో ఆవరణలో ఆధార్ నమోదు చేసుకుని వారికి ప్రత్యేకంగా ఆధార్ కేంద్రం ఏర్పాటు చేసి పేద గిరిజనులు ఇతర వెనుకబడిన వర్గాల వారికి ఆధార్ నమోదు చేస్తున్నామని, వెంటనే నమోదు చేసుకోవాలని, ప్రతి ప్రభుత్వ పథకానికి ఆధార్ అనుసంధానం చేస్తున్నారని, కనుక తప్పక ఆధార్ నమోదు చేసుకోవాలని కోరారు. ఇప్పటికీ 152 మందికి ఆధార్ నమోదు చేశామని, ఇంకా కావలసినవారు వెంటనే చేసుకోవాలని కోరారు. ప్రజాప్రగతి ట్రస్ట్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని ఉన్నత స్థానాలు చేరుకోవాలని కోరారు. ఇప్పటికీ కొంతమంది గిరిజనులు చదువు లేకపోవడంతో వెనకబడి ఉన్నారని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు హరికృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ పాఠశాలలో గ్రామంలో ప్రతి ఒక్కరు ఆధార్ నమోదు చేసుకుని, ఆధార్ కేంద్రం సౌకర్యం గ్రామంలోనే ఉన్నందున వినియోగించుకోవాలని కోరారు. బిస్కెట్లు చాక్లెట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో గిరిజన మహిళలు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు లక్ష్మణరావు పాల్గొన్నారు.

## మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో స్నాతకోత్సవం

విశాలాంధ్ర-చంద్రగిరి: మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో విశ్వవిద్యాలయ విద్యార్థుల ప్రథమ స్నాతకోత్సవం మరియు శ్రీ విద్యానికేతన్ ఇంజనీరింగ్ కళాశాల 13వ పట్టభద్రుల దినోత్సవం ఆగస్టు 11 ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు రిజిస్ట్రార్ సారధి ఓ ప్రకటనలో తెలిపారు. విశ్వవిద్యాలయంలో యం.టెక్., యం.సి.ఏ., యం.బి.ఏ., యం.యస్.సి., పూర్తిచేసుకున్న 323 మంది పి.జి. విద్యార్థులకు పట్టాలు అందచేయనున్నట్లు మరియు శ్రీ విద్యానికేతన్ ఇంజనీరింగ్ కళాశాలలో పట్టభద్రులైన బి.టెక్ విద్యార్థులు 1538 మంది పట్టాలు అందుకోనున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విచ్చేస్తున్నారన్నారు. యం.బి.యు ఛాన్సలర్ డా. మంచు మోహన్ బాబు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తున్నారు. విశిష్ట అతిథులుగా ప్రొఛాన్సలర్ మంచు విష్ణు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు వినయ్ మహేశ్వరి, వైస్ ఛాన్సలర్ ఆచార్య నాగరాజ రామారావు, శ్రీ విద్యానికేతన్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. బి.యం. సతీష్, పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీన్లు., హెచ్.ఓ.డిలు., ఆచార్యులు., అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొంటున్నారని తెలియజేశారు.

## నూతన విద్యా కమిటీ ఛైర్మన్‌లకు ఘన సన్మానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జరిగిన ఎస్ఎంసి ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన విద్యా కమిటీ ఛైర్మన్‌లను శుక్రవారం ఘనంగా సన్మానించారు. బండారుపల్లి జెడ్పి హైస్కూల్ విద్య కమిటీ ఛైర్మన్ చెంచురెడ్డి, హైస్కూల్ విద్య కమిటీ వైస్ ఛైర్మన్ యన్.శారద, ఎలిమెంటరీ స్కూల్ విద్య కమిటీ ఛైర్మన్ ఎన్.మునిరాములు, ఎలిమెంటరీ స్కూల్ వైస్ ఛైర్మన్ ఎల్. చంద్ర, బండారుపల్లి యస్టి కాలని ఎలిమెంటరీ స్కూల్ ఛైర్మన్ జి.బతెమ్మలు ఎంపికయ్యారు. వీరిని తెలుగు దేశం రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవా రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులతో కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురువారెడ్డి వారితో సమావేశమై అభినందలు తెలిపి, అనంతరం మాట్లాడుతూ మీరు బాధ్యతాయుతంగా పిల్లల విద్యా బోధనలు, మిడ్ డే మీల్ పర్యవేక్షిస్తూ ఉండాలని, అభివృద్ధికి మీ వంతు పాటుపడాలని, మా వంతు ప్రభుత్వం తరఫున పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యా శాఖ మంత్రి లోకేష్ విద్యా వ్యవస్థపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నిరంతరం పర్యవేక్షించి అభివృద్ధికి దోహదపడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రెడ్డివారి శివ శంకర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మని యాదవ్, పార్టీ నాయకులు టి.శంకర్ రెడ్డి, భక్తవత్సల రెడ్డి, దామోదర్ రెడ్డి, వెంకటేష్, మాజీ వార్డ్ మెంబర్ గురవయ్య యాదవ్, రాజా, హరి, ముని కృష్ణారెడ్డి, ధనంజయ రెడ్డి, శివ, వెంకట మునిరెడ్డి, పూడి వెంకటేష్, శంకర్ రెడ్డి, మురళి, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా సత్య కుమార్ యాదవ్

విశాలాంధ్ర-చిత్తూరు: జిల్లా కేంద్రమైన చిత్తూరులో జరిగే స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్ హాజరు కానున్నారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ పతాకాన్ని జిల్లా ఇన్చార్జి మంత్రులు ఆవిష్కరించడం ఆనవాయితీగా వస్తుంది. కొత్తగా ఏర్పాటు అయిన తెలుగుదేశం ప్రభుత్వం జిల్లా ఇంచార్జ్ మంత్రులను ప్రకటించకపోవడంతో చిత్తూరులో జరిగే స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్‌ను ఈ వేడుకలకు హాజరుకావాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో ఆగస్టు 15న చిత్తూరులో పోలీస్ మైదానంలో జరిగే స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో మంత్రి పాల్గొన్నున్నారు.

## తిరుపతి పార్లమెంట్ యస్‌టి సెల్ అధ్యక్షుడు సుబ్బయ్యకు ఘన సన్మానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తిరుపతి పార్లమెంట్ యస్‌టిసెల్ అధ్యక్షులు యం.సుబ్బయ్యని శుక్రవారం ఘనంగా సన్మానించారు. ప్రపంచ ఆదివాసీ గిరిజన దినోత్సవ సందర్భంగా తిరుపతి గిరిజన భవన్‌లో యానాదుల సంక్షేమం కోసం నిత్యం పోరాటం చేస్తున్న తిరుపతిపార్లమెంట్ యస్.టి.సెల్.అధ్యక్షులు యం.సుబ్బయ్యని డిఆర్ఓ కె.పెంచలకిషోర్, డిటిడబ్ల్యూఓ వెంకటరమణ సన్మానించి, సత్కరించారు.

## పోషకాపరబిస్కెట్ 'సూపర్ ఎగ్-మిల్క్' బిస్కెట్‌ను విడుదల చేసిన ఐటిసి సన్‌ఫీస్ట్

విశాలాంధ్ర-తిరుపతి: పోషకాహారాన్ని అందించడంలో తమ సహకారాన్ని నొక్కి చెబుతూ, పాలు, గుడ్లను పిల్లలకు మరింత ఆకర్షణీయంగా చేయడంలో ఐటిసి సన్ ఫీస్ట్ సూపర్ ఎగ్ మిల్క్ బిస్కెట్ ను విడుదల చేసింది. దీనిలోని సవాళ్ల పై ఐటిసి సన్ ఫీస్ట్ వివిధ రంగాలకు చెందిన ప్రముఖ వ్యక్తులతో కూడిన పెద్ద చర్చా కార్యక్రమం నిర్వహించారు. నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ (నెక్ )ఛైర్మన్ మదన్ మోహన్ మైతీ,ఐడిఏ ఈస్ట్ జోన్ వైస్ ఛైర్మన్ డాక్టర్ దులాల్ చంద్ర సేన్, క్లినికల్ న్యూట్రిషనిస్ట్ లైఫ్ స్టైల్ కన్సల్టెంట్ డాక్టర్ అనన్య భౌమిక్,సెలబ్రిటీ మామ్ కొనినికా బెనర్జీ,నరిషింగ్ స్కూల్స్ సహ వ్యవస్థాపకులుసీఈఓఅర్చన సిన్హా పాల్గొన్నారు పిల్లల అభివృద్ధి చెందుతున్న సంవత్సరాల్లో గుడ్డు పాలు రెండూ చాలా కీలకమని ప్యానెల్ లోని సభ్యులు ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. విటమిన్లు ఎ, డి, ఇ, ఐరన్ మొదలైన అనేక ఇతర పోషకాలతో కూడిన ప్రోటీన్‌కు మూలం అని వెల్లడించారు. పాలు,గుడ్డు వినియోగం పిల్లలకు మరింత ఉత్తేజాన్ని అందించేలావినూత్న మార్గాలను ప్యానెల్ చర్చించింది. ఈపరిజ్ఞానంఆధారంగా మరియు గుడ్డు పాల బిస్కెట్ పరంగాపరిశ్రమ అంతరాన్నిఅర్థం చేసుకుంటూ, ఐటిసిసన్‌ఫీస్ట్ ఈరోజు తమ తాజా ఉత్పత్తి ఆవిష్కరణ అయిన సన్‌ఫీస్ట్ సూపర్ ఎగ్ - మిల్క్ బిస్కెట్‌ను'గుడ్‌నెస్ ఆఫ్ ప్రోటీన్'తో పరిచయం చేసింది. పిల్లలుపోషకాహారాన్ని పొందేలాఐటిసియొక్క ఉత్పత్తి అభివృద్ధి బృందం ఈ బిస్కెట్‌ను జాగ్రత్తగా రూపొందించింది. ఇంకా, "సూపర్ కాంబో, సూపర్ టేస్ట్" అనే ట్యాగ్‌లైన్,తమ వినియోగదారులకు'గుడ్ ఫర్ యుఉత్పత్తులను అందించడంలో బ్రాండ్ యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుందని ఐటిసిఫుడ్స్ యొక్కబిస్కెట్స్ కేక్స్ క్లస్టర్,సిఓఓ,అలీ హారిస్ షేర్ ఈ సందర్భంగా చెప్పారు. సన్‌ఫీస్ట్ ఎగ్-మిల్క్ బిస్కెట్లు దక్షిణ తూర్పు భారతదేశం అంతటా రూ.5, రూ. 10, రూ.30. ధరల వద్ద అందుబాటులో ఉంటాయని తెలిపారు.

## నాగ పంచమి పూజలు

విశాలాంధ్ర-చిత్తూరు: స్థానిక మృత్యుంజయస్వామి ఆలయ ఆవరణలో గల నాగదేవతలకు విశేష పూజలు నిర్వహించారు శ్రావణమాసం శుక్రవారం పురస్కరించుకొని పట్టణంలోని ఆర్యవైశ్య మహిళలు ఉదయాన్నే ఆలయానికి చేరుకుని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు ఈ కార్యక్రమంలో పట్టణంలోని ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి కృషి

### జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు పభ్రాకర్ నాయుడు

**విశాలాంధ్ర-రామచంద్రాపురం:** రైతుల సంక్షేమానికి అందరి సహకారంతో కృషి చేయనున్నట్లు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ నాయుడు అన్నారు.జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులుగా నియామకం పొందిన పభ్రాకర్ నాయుడుని బీజేపీ నాయకులు శుక్రవారం మండల కేంద్రంలో దుశ్శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం పలు పథకాలను అమలు చేస్తున్నదని గుర్తు చేశారు. రాష్ట్రంలోని యన్ డిఏ కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతిగా ఆయన అభివర్ణించారు.అందరినీ కలుపుకొని పార్టీ అభివృద్ధికి ముందుకు సాగనున్నట్లు తెలియజేశారు.బిజెపి నాయకులు మాట్లాడుతూ పార్టీని అట్టడుగు స్థాయి నుంచి బలోపేతం చేయడానికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు చేరువ చేయడానికి నిరంతరం పనిచేద్దామన్నారు.ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు నర్సాని జనార్దన్ నాయుడు, నాయకులు శివశంకర్ రెడ్డి, గోపీనాథ్ రెడ్డి, ప్రసాద్, మునెయ్య, చండీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేణిగుంట తహశీల్దార్‌గా సురేష్ బాబు

**విశాలాంధ్ర-రేణిగుంట:** రేణిగుంట తహశీల్దార్ గా సురేష్ బాబు ఈయన కరకంబడి కట్టపుట్టలమ్మను దర్శించుకొని శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో పుత్తూరు తహసీల్దార్‌గా పనిచేశారు. సాధరణ బదిలీల్లో భాగంగా రేణిగుంట కి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అనంతరం ఆయనను ఆర్టీపీ మండల ప్రెసిడెంట్ కర్ణకార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

## స్మశానవాటికకు స్థలం చూపండి మహాప్రభో

**విశాలాంధ్ర-చిత్తూరు :** ఏళ్ల తరబడి స్మశాన వాటిక లేక ఇబ్బందులు పడుతున్నాము స్థలము చూపించి సమస్య పరిష్కరించాలని పలుపురు తహసిల్దార్ హనుమంతు నాయక్ తో మొరపెట్టుకున్నారు పట్టణంలోని బత్తలాపురం రోడ్డులో 70 దాసరి కుటుంబాలు నివసిస్తున్నాయి అయితే తమకు స్మశాన వాటిక లేక ఇబ్బందులు పడుతున్నామని నరసింహులు దాసు అన్నారు పలుమార్లు రెవెన్యూ దృష్టికి తీసుకెళ్ళినప్పటికీ కాలయాపన చేస్తున్నారని ఆయన అన్నారు తమ కుటుంబాల్లో ఎవరైనా మరణిస్తే స్మశాన వాటిక లేక ఇబ్బందులు పడుతున్నామని వర్షాకాలంలో మరింత ఇబ్బందులు పడాల్సి వస్తుందని తాహసిల్దార్ హనుమంత నాయక్ కు వినతి పత్రాన్ని అందించారు ఈ కార్యక్రమంలో పెద్ద రెడ్డప్ప శ్రీనివాసులు రమణ సుబ్రహ్మణ్యం శివాజీ రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

# మంత్రోచ్ఛరణల నడుమ శిఖర యంత్ర ప్రతిష్ఠ

### కుంభాభిషేకం విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే నాని కృతజ్ఞతలు

**విశాలాంధ్ర-చంద్రగిరి:** జగన్మాత, సత్య ప్రమాణాలకు నెలవై, చంద్రగిరిలో వెలసిన గ్రామ దేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయ నూతన పునః మహా కుంభాభిషేకంలో ప్రధాన ఘట్టమైన ఆలయ శిఖర కలశ స్థపన పవిత్రమైన వేద ఘోష మధ్య శుక్రవారం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, సుధా రెడ్డి దంపతుల చేతుల మీదుగా రిత్విక్కులు నిర్వహించారు. మొదటగా గణపతి పూజతో మూడవ రోజు కార్యక్రమాన్ని ప్రారంభించారు. పంచగవ్య పూజ మార్జన్యాలు, కలన్యాసాలు నిర్వహించారు. ఎమ్మెల్యే నాని సాంప్రదాయ దుస్తులను ధరించి తలపాగా చుట్టుకుని తన సతీమణి సుధా రెడ్డి, తనయుడు వినీల్ సాయి, ఆలయ కమిటీ అధ్యక్షులు మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, కార్యనిర్వహణాధికారి పుట్టా రామకృష్ణారెడ్డి, మరియు నాయకులు, మాజీ ఆలయ కమిటీ అధ్యక్షులు సభ్యులు, వెంట రాగా మంగళ వాయిద్యాలు, పంబల మేళాలతో, ఓం శక్తి నామస్మరణ నడుమ, కిలారింపులతో కలశాన్నీ ఊరేగింపుగా ఆలయ ప్రదక్షణ నిర్వహించి, గర్భాలయ గోపుర శిఖరం పైన ప్రతిష్ఠింపజేసి సంప్రోక్షణ నిర్వహించారు. మూడు రోజులపాటు మండపంలో మంత్ర ఆరాధనలో ఉంచిన సహ సహస్ర కలశాలను ఎమ్మెల్యే నాని కుటుంబ సభ్యులతో పాటు కంకణదారులైన భక్తులు అమ్మవారి నామ ఘోషల మధ్య ఆలయ గోపుర శిఖరం పైకి తీసుకుని వెళ్లి నూతన కలశ స్థాపిత, శిఖరంకు గట్టాభిషేకం నిర్వహించారు. పవిత్ర కర్పూర నీరాజనం సమర్పించారు. మహా మూల మంత్రాలతో మూడు రోజులపాటు యాగశాలలో నిర్వహించిన హోమంలో ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతుల చేతుల మీదుగా అగ్నిహోత్రునికి పూర్ణాహుతి సమర్పింపజేశారు. శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయ నూతన శిఖర కలశ సహిత యంత్ర స్థాపన మహా కుంభాభిషేక ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే పులివర్తి నాని పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. మహిమాన్విత మైన

"మూ కార,"ఎ"కారాల అమ్మ మూలస్థాన ఎల్లమ్మ సర్వజనులకు సుఖ సంతోషాలు కలిగించాలని, రాష్ట్రమంతా సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే నాని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. చారిత్రాత్మకమైన అమ్మవారి ఆలయం తమ చేతుల మీదుగా మహా కుంభాభిషేకం జరుపుకోవటం తన పూర్వజన్మ సుకృతమని ఆయన అభిప్రాయపడ్డారు. అమ్మవారి సన్నిధిలో ఉన్న ఈ ప్రాంత ప్రజలందరూ ఎంతో అదృష్టవంతులుగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులతో పాటు వేలాదిమందిగా భక్తులు పాల్గొన్నారు.

**వేద పండితులకు, ఆలయ సిబ్బందికి సన్మానం:** శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయ పునః నూతన కుంభాభిషేక మహోత్సవంలో వేదమంత్ర పారాయణతో ఎంతో గొప్పగా హోమాది కార్యక్రమాలు నిర్వహించిన శైవాగమ పండితులు అల్లవరపు సుబ్రహ్మణ్యం దీక్షితావదనుల బృందానికి వెండి కడియాలను బహూకరించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి పుట్టా రామకృష్ణారెడ్డి, ఆలయ వంశపారంపర్య అర్చకులు పూజారి పద్మావతి, అరుణకుమారీల బృందం, ఆలయ సిబ్బందికి నూతన వస్త్రాలతో పాటు పండ్లు తాంబూలాలు అందించి ధన్యవాదాలు తెలియజేశారు.

## భారతీయ సంస్కృతికి వైఖానస ఆగమ శాస్త్రమే ప్రమాణం

### శ్రీ కశ్యప మహర్షి జయంతి సభలో పండితుల ఉద్ఘాటన

**విశాలాంధ్ర-తిరుమల:** శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆరాధన విధానానికి శ్రీ వైఖానస మహర్షి రచించిన వైఖానస భగవత్ శాస్త్రం మూలమని పండితులు పేర్కొన్నారు. తిరుమల ఆస్థాన మండపంలో శ్రీ వైఖానస దివ్య సిద్ధాంత వివర్ధిని సభ మరియు టీటీడీ ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ వైఖానస మహర్షి శిష్యులలో ఒకరైన శ్రీ కశ్యప మహర్షి తిరు నక్షత్రోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.శ్రీ వైఖానస సభ కార్యదర్శి శ్రీ శ్రీనివాస దీక్షితులు మాట్లాడుతూ విద్యార్థులు వైజ్ఞానిక దృక్పథంతో శాస్త్రాధ్యయనం చేసి సమాజానికి సేవ చేయాలన్నారు. శ్రీవిఖనస ట్రస్టు కార్యదర్శి శ్రీ ప్రభాకరాచార్యులు మాట్లాడుతూ ఆలయ సంస్కృతికి ఆధారమైన ఆగమశాస్త్రాల పరిరక్షణ సమాజం బాధ్యతగా స్వీకరించాలని, జ్ఞానాన్ని అందించిన మహర్షుల జయంతులను పండుగలుగా జరుపుకుంటూ, ఆలయ సాంప్రదాయాలు పాటిస్తూ, భగవద్దర్శనంతో ప్రశాంత జీవనం పొందాలన్నారు.శ్రీ వైఖానస దివ్య సిద్ధాంత వివర్ధినీ సభ అధ్యక్షులు శ్రీ రాఘవ దీక్షితులు ప్రసంగిస్తూ, పూర్వ కాలంలో అవతరించిన శ్రీ శ్రీ విఖనస మహర్షి, శ్రీ భృగు, శ్రీ అత్రి, శ్రీ మరీచి, శ్రీ కశ్యప మహర్షుల జ్ఞాన ఫలాలు నేటికీ సమాజాన్ని ధర్మమార్గంలో పయనింపజేస్తూ సమాజాన్ని ఆలయ వ్యవస్థతో అనుసంధానం గావించిందని చెప్పారు. మానవాళిని మహోన్నత స్థితికి చేర్చే ఆరాధనా విధానం శ్రీ కశ్యప మహర్షి జ్ఞానకాండ గ్రంథం లో వివరించారని తెలిపారు. ఈ సభలో శ్రీ వేంకటేశ్వర వేద విశ్వ విద్యాలయం ఆచార్యులు, ధర్మగిరి వేదవిజ్ఞాన పీఠం అధ్యాపకులు, విద్యార్థులు, ఇతర పండితులు పాల్గొన్నారు.

## 11, 12 తేదీలలో శ్రీ పాలేటమ్మ జాతర

**విశాలాంధ్ర-సోమల:** సోమల మండలం నెల్లిమంద పంచాయతీలో వెలసిన శ్రీ పాలేటమ్మ అమ్మవారి జాతరను ప్రతి ఏటా నిర్వహించడం ఆనవాయితీ. ఈ ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయలకు అనుగుణంగా మంగళవారం అమ్మవారిని ఆలయం లోపల ఉన్న అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బయటకు తీశారు.అలాగే ఆనవాయితీగా ఉబయదారులుగా సోమలలో ఉన్న పాయల వంశస్తుల ఇంటికి శ్రీ పాలేటమ్మను తీసుకొని వెళ్లి కొలువు తీర్చారు. అనంతరం బుధవారం సోమల, గొల్ల పల్లిలో అమ్మవారి ఊరేగింపును నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని పుష్పాలతో పూజించి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఆగస్టు 11, 12 తేదీలలో శ్రీ పాలేటమ్మ జాతరను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూజారి సాకి బండ నరసింహులు పాయల కుటుంబీకులు నాగరాజు, జగన్ మోహన్, శివ, చిన్న, నరేంద్ర, సి.ఎం.సురేష్, వరదమ్ వెంకట రమణ, చెన్న కేశవులు, రమేష్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో ఘనంగా గరుడ పంచమి

**విశాలాంధ్ర-తిరుమల:** గరుడపంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం తిరుమలలో శ్రీమలయప్పస్వామివారు తమ ఇష్టవాహనమైన గరుడునిపై తిరుమాడ వీధులలో విహరించి భక్తులను కటాక్షించారు. రాత్రి 7 గంటలకు గరుడ వాహనసేవ జరిగింది. శ్రీవారి వాహనాల్లోను, సేవకుల్లోను అగ్రగణ్యుడు గరుడుడు. ప్రతి ఏడాదీ గరుడ పంచమిని శుక్ల పక్షం ఐదవ రోజు ఘనంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా "గరుడ పంచమి" పూజను నూతన దంపతులు తమ వైవాహిక జీవితం ఆనందదాయకంగా వుండేందుకు, స్త్రీలు తమకు పుట్టే సంతానం గరుడునిలాగా, బలశాలిగా ఉండేందుకు చేస్తారు. గరుడ వాహనసేవలో అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, సివి అండ్ ఎస్ఓ శ్రీధర్, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మాంబట్టు సెజ్‌ను సందర్శించిన పరిశ్రమల శాఖ కార్యదర్శి

**విశాలాంధ్ర-తడ:** తడ మండల పరిధిలోని మాంబట్టు ఏపీఐఐసీ సెజ్ ను పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ శుక్రవారం సందర్శించారు. నూతన పరిశ్రమల ఏర్పాటు కొరకు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ ఎస్పి సుబ్బారాయుడు సంబంధిత అధికారులతో కలిసి పలు అంశాలపై చర్చించారు. మాంబట్టు పారిశ్రామిక వాడలో నెలకొల్పబడిన పరిశ్రమల గురించి సంబంధిత అధికారులను అడిగి మాప్‌ను పరిశ్రమ ఏర్పాటుకు ఖాళీ స్థలాల గురించి తెలుసు కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
తిరుపతి, చిత్తూరు జిల్లా, శనివారం 10 ఆగస్టు 2024

# మోటార్ వాహన చట్టాలపై అవగాహన అవసరం

## - జిల్లా జాయింట్ కలెక్టర్

**విశాలాంధ్ర -చిత్తూరు :** మోటార్ వాహన చట్టం లోని సెక్షన్- 200 ను సవరిస్తూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులపై ప్రజలకు అవగాహన అవసరమని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు తెలిపారు.శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ నందు మోటార్ వాహన చట్టంలోని సెక్షన్ 200 ను సవరిస్తూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులకు సంబంధించిన అంశాలపై కూలంకుషంగా డిస్టిక్ కన్స్యూమర్ ఇన్ఫర్మేషన్ సెంటర్ వారు తయారుచేసిన పోస్టర్లను జిల్లా జాయింట్ కలెక్టర్, నేషనల్ కన్స్యూమర్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ చదలవాడ హరిబాబు తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మోటారు వాహన చట్టంలోని సెక్షన్ 200 లను సవరిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, జూన్ నుండి నూతన నిబంధనలు అమల్లోకి వచ్చాయని, గత చట్టం కంటే నూతన చట్టం లోని నిబంధనలు కఠినంగా ఉన్నాయని గతంలో జరిమానాలతో సరిపెట్టేవారని, ఇప్పుడు అదనంగా జైలు శిక్ష కూడా విధించేలా చట్టంలో మార్పులు చేశారని వీటి పై ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు.నూతన చట్టం ప్రకారం మైనర్ వాహనం నడిపితే తల్లి దండ్రులు లేదా సంరక్షకులకు మూడేళ్ల జైలు శిక్ష ,25 వేల రూపాయలు జరిమానా విధిస్తారని తెలిపారు. మైనర్ రైడింగ్,ట్రీపుల్, ర్యాష్, స్నేక్ డ్రైవింగ్ ఇలా రకరకాల డ్రైవింగ్ లతో తోటి చోధకుల ప్రాణాలతో చెలగాటమాడు తున్న వారి పై చట్టం లో కఠినం గా నిబంధనలు కలవన్నారు.నిబంధనలకు విరుద్ధంగా హారన్ లను తయారుచేసిన కంపెనీలు,విక్రయించిన డీలర్లకు రూ.లక్ష వరకు జరిమానా, ఇన్సూరెన్స్ లేని వాహనాలు పట్టుబడితే మొదటి తప్పిదానికి మూడు నెలలు జైలు శిక్ష రూ. 2000 జరిమానా, రెండోసారి పట్టుబడితే జైలు శిక్ష తో పాటు రూ.4 వేలు జరిమానా అనవసరంగా హారన్ మోగిస్తే మొదటి సారి తప్పిదానికి రూ.1000,రెండవసారి అదే తప్పిదం చేసి రూ.2000 చెల్లించుకోక తప్పదని నిర్దేశించిన దానికంటే ఎక్కువ వేగంగా వాహనం నడిపితే రూ.1000 జరిమానా ఉంటుందని, సెల్ఫోన్ లో మాట్లాడుతూ వాహనం నడిపితే రూ. 10,000 జరిమానా వాహనం తనిఖీ చేయడానికి నిరాకరిస్తే 750 రూపాయలు జరిమానా విధిస్తారని, మద్యం తాగి వాహనం నడిపితే మొదటి తప్పుగా పదివేలు జరిమానాలతో పాటు ఆరు నెలలు జైలు శిక్ష విధిస్తారని, రెండవసారి పట్టుబడితే 15000 జరిమానా,3 సంవత్సరాలు జైలు శిక్ష విధిస్తారని అంబులెన్సుకు దారి ఇవ్వకపోతే 10000 జరిమానా చెల్లించాలని లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే 5000 జరిమాన అని ఈ విషయాలపై అవగాహన ప్రజలకు అవసరమన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలి

## - డి ఆర్ ఓ.బి.పుల్లయ్య

### చిత్తూరులో ఘనంగా ప్రపంచ ఆదివాసుల దినోత్సవ వేడుకలు

**విశాలాంధ్ర. -చిత్తూరు:** గిరిజనులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినిగం చేసుకోవాలని, ఆదివాసుల హక్కుల పరిరక్షణ కోసం 1994 సంవత్సరం లో ఐక్య రాజ్య సమితి ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ప్రపంచవ్యాప్తంగా ఆదివాసుల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని జిల్లా రెవిన్యూ అధికారి బి.పుల్లయ్య పేర్కొన్నారు.శుక్రవారం చిత్తూరు నగర పాలక సంస్థ మేయర్ ఆముదం, డ్వామా పిడి.యన్ .రాజశేఖర్,జిల్లా గిరిజన సంక్షేమ సాధికారత అధికారి ఎస్.మూర్తి తో కలసి స్థానిక డిఆర్డీఏ సమావేశం హాల్ నందు నిర్వహించిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలలో జిల్లా రెవిన్యూ అధికారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి ఆర్ ఓ మాట్లాడుతూ అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ప్రపంచవ్యాప్తంగా నిర్వహించబడుతుందని. ఆదివాసుల హక్కుల పరిరక్షణ కోసం ఈ దినోత్సవం నిర్వహించుకో వాలని 1994లో ఐక్య రాజ్య సమితి ప్రకటించిందని తెలిపారు. గిరిజనుల పిల్లలు చదువుకోవడం వల్ల వారి జీవన విధానం తో మార్పు వారి స్థితిగతులు బాగుండాలంటే ప్రతి గిరిజన కుటుంబంలోని పిల్లలందరినీ బడికి పంపించి చదివించాలన్నారు. వాళ్లు చదువుకుంటే వాళ్ళ జీవితాలు అభివృద్ధి చెందుతాయని వారే మిమ్మలను పోసించగలరని తెలిపారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందుకొని గిరిజనులు అభివృద్ధి చెందలన్నారు.ప్రభుత్వం గిరిజనులకు విద్య,వైద్యం అందిస్తుందని దాని ఉపయోగించుకోవ లన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పి డి. రాజశేఖర్ మాట్లాడుతూ మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ వారి పై పోరారడంలో గిరిజన పాత్ర చాలా ముఖ్యమైనదని తెలిపారు. గిరిజనులు సమాజానికి దూరంగా అడవులో,కొండ,కోనలో ఉంటూ అభివృద్ధికి నోసుకోకుండా జీవిస్తుంటారని,గిరిజన లు అభివృద్ధి చెందుటకు వసతి గృహాలు, అంగన్ వాడి కేంద్రాల అందుబాటులో ఉన్నాయని, గిరిజనులు పిల్లలను బడికి పంపించి బాగాచదివించుకోవ లన్నారు.గిరిజనుల కు ఏమైనా సమస్యలు ఉంటే ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ నందు నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కారా వేదికలో అర్జీలు అందజేయవచ్చునని, మరియు మూడు నెలలకు ఒక్క సారి జిల్లా స్థాయి లో జరిగే డి వి యం సి సమావేశంలో లో కూడా మీ సమస్యలు పరిష్కరించుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ మేయర్ అముదా మాట్లాడుతూ గిరిజన ప్రజలు అన్ని రకాల గా అభివృద్ధి చెందాలన్న ముఖ్య ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను గిరిజనులకు అందజేస్తుందని, గిరిజనులలో చైతన్యం వచ్చి గిరిజన పిల్లలందరిని చదివించుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయులు గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు జిల్లా కేంద్రం లో గిరిజన భవనం నిర్మించాలని తదితరు లు అంశాలపై గిరిజన సంఘాల నాయకులు ప్రసంగించారు. అనంతరం జిల్లాలోని గిరిజన వయోవృద్ధులు ఇద్దరిని దృశ్యాలతో సన్మానించారు, గిరిజన జయభేరి మాసపత్రిక 8 వ సంచికను డి ఆర్ ఓ, ఆవిష్కరించారు. అంతకు ముందు జ్యోతి ప్రజ్వలన చేసి అల్లూరి సీతారా మరాజు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, ఈ కార్యక్రమంలో గిరిజన గురుకుల పాఠశాల బాలికలు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ సంస్థ పి డి.పద్మనాభం, సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిణి డాక్టర్ రాజ్యలక్ష్మి, సమాచార శాఖ విశ్రాంతి ఉద్యోగి ఇ. రఘురామ్, చిరంజీవి, కృష్ణ నాయక్, మాలే గిరిధర్, మునీంద్ర నాయక్,కృష్ణ నాయక్, జి.వి.రమణ,అది నారాయణ, సుగుణమ్మ, డి వి యం సి సభ్యులు దేవరాజులు,రాజ్ కుమార్,బాబు,మునస్వామి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారులు,సిబ్బంది,గురుకుల పాఠశాల ఉపాధ్యాయరాలు గిరిజన సంఘాల నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే పీడీ యాక్టులు

- అక్రమ మద్యం కట్టడికి పటిష్ట చర్యలు
- యువత ఈజీ మనీకి అలవాటు పడొద్దు
- తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు
- రూ. 36 లక్షల విలువచేసే మద్యం బాటిళ్లను ధ్వంసం

**విశాలాంధ్ర - తిరుపతి సిటీ:** చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే పీడీ యాక్టులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు హెచ్చరించారు. సార్వత్రిక ఎన్నికలు - 2024 సమయంలో అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడిన మద్యం బాటిళ్లను, అనుమతి లేకుండా బెల్టు షాపుల ద్వారా అమ్ముతుండగా పట్టుబడిన మద్యం బాటిళ్ళు, నాటుసారాను జిల్లా పోలీసు, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ మెంట్ బ్యూరో అధికారులు స్థానిక బాలాజీ కాలనీ పోలీస్ క్వార్టర్స్ ప్రాంగణంలో శుక్రవారం ధ్వంసం చేశారు. దాదాపు 27,568 వివిధ రకాల పరిమాణంలో ఉన్న మద్యం బాటిళ్లను (క్వార్టర్, హాఫ్, ఫుల్) రోడ్ రోలర్ సహాయంతో తొక్కించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికల సమయంలో ఇతర రాష్ట్రాల నుంచి తిరుపతి జిల్లా మీదుగా అక్రమంగా తరలిస్తున్న మద్యం బాటిళ్లను పలు సందర్భాల్లో పట్టుకున్నట్లు చెప్పారు. అలాగే అనుమతి లేకుండా బెల్టుషాపులు నిర్వహిస్తూ అమ్ముతున్న వారిపై 300 కేసులు రిజిస్టర్ చేసి, సీజ్ చేసిన 27,568 బాటిళ్లను రోడ్లు రోడ్ రోలర్ సాయంతో ధ్వంసం చేసినట్లు తెలిపారు. వీటి విలువ దాదాపు 36 లక్షల రూపాయలు ఉంటుందని చెప్పారు. అధిక సంపాదనకు ఆశపడి అనుమతి లేకుండా ఇతర రాష్ట్రాల నుంచి మద్యం బాటిళ్లను సరఫరా చేసి వాటిని అమ్మడం చట్టరీత్యా నేరమని, అటువంటి చర్యలకు పాల్పడితే శిక్షార్హులు కాక తప్పదని హెచ్చరించారు. అనుమతి లేకుండా బెల్టుషాపులు నిర్వహిస్తూ మద్యం అమ్మకాలు చేయరాదని, అతిక్రమిస్తే అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఇటీవల కాలంలో అక్రమ ధనార్జన కోసం చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ చాలామంది ముఖ్యంగా యువకులు తమ జీవితాలు నాశనం చేసుకుంటున్నారని, ఇటువంటి వాటికి దూరంగా ఉంటూ గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని ఆయన సూచించారు. ఇతర రాష్ట్రాల నుంచి అక్రమ మద్యం తిరుపతి జిల్లా మీదుగా రాష్ట్రం లోకి ప్రవేశించ కుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పోలీసు సిబ్బందిని, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులకు సూచించారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి తిరుపతి జిల్లాలోకి వచ్చే దారులు అన్నింటిలోనూ ఎంట్రీ పాయింట్ల వద్ద నిఘాను ముమ్మరం చేస్తూ, దాడులు నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు, కులశేఖర్ , రాజేంద్ర, ఎక్సైజ్ సూపరింటెండెంట్, తిరుపతి సీఐలు, ఎస్సైలు పోలీస్, సెబ్, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# పార్కుల నిర్వహణ మరింత మెరుగ్గా చేపట్టండి: కమిషనర్

**విశాలాంధ్ర- తిరుపతి సిటీ:** నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నగరంలో ఉన్న పార్కుల నిర్వహణ మరింత మెరుగ్గా చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. రోజువారీ తనిఖీల్లో భాగంగా శుక్రవారం ఉదయం బైపాస్ రోడ్డులోని ప్రకాశం పార్కును పరిశీలించారు. పార్కు నిర్వహణ సరిగా లేదని, మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉన్నాయని, త్రాగునీటి సౌకర్యం కల్పించాలని, ఆట వస్తువులు, ఓపెన్ జిమ్ పరికరాలు మరమ్మత్తులు చేయించాలని పలువురు వాకర్స్ కమిషనర్ దృష్టికి తెచ్చారు. అన్నింటినీ పరిశీలించి అన్ని సౌకర్యాలు కల్పిస్తామని కమిషనర్ అన్నారు. అంతకముందు చేపల మార్కెట్ వెనుక గల మధురానగర్ మస్టర్ పాయింట్ వద్ద ముఖ ఆధారిత హాజరును పరిశీలించారు. గైర్హాజరు అయినా వారిపై చర్యలు తీసుకోవాలని హెల్త్ ఆఫీసర్ ను ఆదేశించారు. చేపల మార్కెట్ వద్ద ట్రాఫిక్ జామ్ అవుతోందని, దుర్వాసన వస్తోందని ప్రజల ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయం కోసం పరిశీలన చేశారు. అన్నా క్యాంటీన్ల ను పరిశీలించి చిన్నచిన్న మార్పులను సూచించారు. తీర్థకట్ట వీధి తదితర ప్రాంతాల్లో పారిశుధ్య పనులు పరిశీలించి మరింత మెరుగ్గా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరిం టెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్ వెంకట్రామిరెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, డి.ఈ.లు విజయకుమార్ రెడ్డి, సంజయ్ కుమార్, మహేష్, శ్రావణి, రాజు, డి.సి.పి. శ్రీనివాసులు రెడ్డి,శానిటరీసూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి తదితరులు అన్నారు.

### కేంద్రం సహకరించకపోతే

# పోలవరం పూర్తి చేయడం కష్టం

- పోలవరం వ్యయ అంచనా రూ.55,548.87 కోట్ల ఆర్థిక సాయాన్ని అందించాలి
- రాష్ట్రం చేసిన ఖర్చును కేంద్ర ప్రభుత్వం తిరిగి చెల్లించాలి
- పార్లమెంట్ సమావేశంలో తిరుపతి ఎంపీ గురుమూర్తి

విశాలాంధ్ర- తిరుపతి సిటీ: పోలవరం నిర్మాణంపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని ఎండగడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు ఏపీ రీఆర్గనైజేషన్ అమెండ్మెంట్ బిల్లు-2023ను ప్రైవేటు మెంబర్ బిల్లుగా ప్రవేశ పెట్టారు. శుక్రవారం వైసీపీ ఎంపీ మద్దిల గురుమూర్తి ప్రైవేట్ బిల్లుని పార్లమెంటులో ప్రవేశ పెట్టారు.పోలవరం ప్రాజెక్ట్ జాతీయ ప్రాజెక్ట్ అని, ఇది ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు అత్యంత ప్రాముఖ్యత కలిగినదని, ఆంధ్రప్ర దేశ్ ప్రజల జీవనాధారంగా పరిగణించబడుతుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 ప్రకారం ప్రాజెక్ట్ను నిర్మాణం కోసం పర్యావరణ, అటవీ, పునరావాసం సహా అవసరమైన అన్ని అనుమతులను పొందడం కేంద్ర ప్రభుత్వం బాధ్యత అని చట్టంలో పొందుపరచబడి ఉందని ఆయన అన్నారు. 2010-11 ధరల ప్రకారం పోలవరం డ్యామ్ నిర్మాణం అంచనా వ్యయం రూ.16,010.45 కోట్లు కాగా నిర్మాణ సమయం, ఖర్చుపెరగడం వలన నిర్మాణ వ్యయం అనేక రెట్లు పెరిగిందని తెలియజేసారు. భూసేకరణ, పునరావాస చట్టం, 2013 ప్రకారం ప్రాజెక్ట్ నిర్మాణ ప్రాంతాన్ని న్యాయమైన పరిహారం మరియు పారదర్శకత హక్కు కింద పెరిగిన పరిహారం ఇవ్వాల్సి రావడం తోపాటుగా ద్రవ్యోల్బణం, అధిక వ్యయం కారణంగా 2011-12 ధరల ప్రకారం 2024లో ప్రాజెక్ట్ను నిర్మాణం చేయడం కష్టమని తెలియజేశారు.పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ 2017-18 లో 2018 దరల ప్రకారం సిఫార్సు చేసిన పోలవరం నీటిపారుదల ప్రాజెక్ట్ను పూర్తి చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోలవరం డ్యామ్ పూర్తి చేయడానికి అవసరమైన నిబంధనలతో 2వ సవరించిన వ్యయ అంచనా (ఆర్.సి.ఇ-3) ని రూ. 57,297.42 కోట్లతో సమర్పించ బడిందని తెలియజేసారు. ఈ సవరించిన 2వ వ్యయ అంచనా (ఆర్.సి. ఇ-3) రూ.55,548.87 కోట్లతో జాతీయ జల సంఘం యొక్క టెక్నికల్ అడ్వైజరీ కమిటీ 2019లో ఆమోదించిందని దాని ప్రకారం నిధులు మంజూరు చేయాలనీ డిమాండ్ చేసారు. పోలవరం ప్రాజెక్ట్ నీటిపారుదలలో అంత ర్భాగమైనందున కేంద్ర ప్రభుత్వం నుండి నీటి సరఫరా భాగానికి నిధులు మంజూరు కోసం కోరడం జరిగిందన్నారు. ఈ అంశాలు ఆమోదం కోసం క్యాబినెట్ ముందు ఇప్పటివరకు ఉంచబడలేదని తెలియజేయస్తూ పేర్కొన్న లక్ష్యాలను సాధించ డానికి ఆంధ్ర ప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లు, 2024 చట్టాన్ని సవరించాలని ప్రైవేట్ మెంబర్ బిల్లు ప్రవేశపెట్టామని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి తెలియజేశారు.